తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. పరోత్తమరెడ్డి ఎం. ఏ.

కాస వస్త్రాలను కొని ఆనందింత

సంపుటి 9 : సంచిక 88
పేజీలు 4 : వెల 0-1=0
హైద్రాబాద్ : శుక్రవారం
30—3—1956

100394

సహకార వైద్యశాల ప్రతిపాదన

హైద్రాబాద్, మార్చి 29: హైద్రాబాద్ నగరంలోని ఓ భాగంలో ఒక సహకార వైద్యశాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరచదలుస్తున్నది. ఈ ప్రాంతంలో 30 వేల మంది కలరు. అయిదు వేల కుటుంబాలు రిజిస్టరు చేయబడి కుటుంబానికి నెలకు రెండు రూపాయల చొప్పున వసూలు చేయబడుతుంది. ఎక్స్‌రే పరీక్ష, మందులు, డాక్టర్లు ఇండ్లకొచ్చి పరీక్ష చేయడం ఉంటుంది. భారతదేశంలో ఇట్టి దవాఖానా ఏర్పరచబడ నుండటం ఇదే తొలిమారు. ఇట్టిఆస్పత్రులు క్రమంగా ఇతరచోట్ల ఏర్పరచబడుతవి.

పరస్పరాంగీకారంతో నూతన రాష్ట్రం పేరు మార్పు?

ఆంధ్ర-తెలంగాణను గూర్చి లెజిస్లేచర్‌పార్టీ ఉపసంఘ సిఫారసు

హైదరాబాద్, మార్చి 29

రాష్ట్రాల పునర్‌నిర్మాణ బిల్లును పరిశీలించుటకు ఏర్పరచబడిన కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ ఉపసంఘం ఆంధ్ర తెలంగాణా పేరును ఉభయ ప్రాంతాలవారు పరస్పర అంగీకారంతో మార్చుకొనవచ్చని సిఫారసు చేసినది. ఈ కమిటి చేసిన ఇతర సిఫారసులు ఆంధ్ర తెలంగాణా రాష్ట్రానికి లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉండాలని, హైకోర్టు హయిద్రాబాద్ నగరంలో ఏర్పరచ బడాలని.

వచ్చే జనరల్ ఎన్నికలలో ఎన్నికయ్యే తెలంగాణా ప్రాంత సభ్యుల అయిదేండ్ల వరకు ఉండనివ్వాలని, హయిద్రాబాద్‌లో తొలగింప బడే జడ్జీలు మరియు రాష్ట్ర ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలు చూపించే అవకాశం బిల్లులో నిర్దేశింప బడాలని ఈ ఉపసంఘం కోరినది.

బొంబాయి నగరాన్ని కేంద్రం స్వాధీనం చేసుకోరాదని, దీనిని మహారాష్ట్రంలో చేర్చాలని ఈ ఉపసంఘం కోరుతున్నది.

పాకిస్తాన్ 'సీటో', బాగ్దాద్ పాక్టులలో చేరడానికి ఇండియాపై ద్వేషమే కారణం

లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 29

భారతదేశంపట్లగల ద్వేషంవలననే పాకిస్తాన్ "సీటో" మరియు బాగ్దాద్ ఒప్పందాలలో చేరినదని భారతప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు.

"సీటో" లాని యితర సభ్యులకు యిదే భావం లేనప్పటికి వారి భావాలు వేరైనవని శ్రీ నెహ్రూ అన్నారు.

"సీటో" మరియు బాగ్దాద్ ఒప్పందాలు కూడా చాలా తప్పుమార్గములో పడినవని, అవి భారతదేశానికి ఎక్కువ నష్టాన్ని కలిగించేవని అన్నారు. "అవి రెండు మూడు సంవత్సరములు ఇండియాను చుట్టడానికి ఉద్దేశింపబడినవి. బాగ్దాద్ ఒప్పందాన్ని ఎత్తివేసి పశ్చిమ ఆసియాలోముందే నన్నమాలిన ఉద్రిక్తతను కలిగించినది. ఇక పశ్చిమ ఆసియా భద్రతకుఉద్దేశింపబడినట్లు ఎవరైనా ఎలా చెప్పగలుగుతున్నారో నాకు అర్థంకావడం లేదు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

"భారతదేశం పట్లగల పగ, విద్వేషం కారణంగానే పాకిస్తాన్ "సీటో" మరియు బాగ్దాద్ ఒప్పందాలలో చేరింది. దానికి నేను చాల విచారిస్తున్నాను" అని శ్రీ నెహ్రూ అన్నారు. భారతదేశం పాకిస్తాన్ పట్ల ద్వేషభావాన్ని కలిగిఉందని అయిన పాకిస్తాన్ కుట్రపన్నుతున్నది. సోవియట్ రష్యా నుండి దాడి వస్తుందని భయపడి పాకిస్తాన్ ఆ ఒప్పందాలలో చేరినదని యుక్రెయిన్ భావించు. నిజానికి అట్టిదేమీ జరుగదు. పాకిస్తాన్ వార్తా పత్రికలు చదవినా, పాకిస్తాన్‌లోని రాజ్యసభ నాయకుల ప్రకటనలను చదివినా వారు ఇండియా కారణంగా భయపడినట్లు, ఇండియాపట్ల ఎక్కడ తమ బలాన్ని ప్రదర్శించుకోవడానికి కృషిచేస్తున్నట్లు అవగతమౌతుంది.

దేశ విదేశాంగ విధానం పై సభ్యులు ప్రశ్నలను అడిగారు. విదేశాంగ విధానం సూత్రప్రాయంగా మందిదన్న ఆదాయ పన్నులనుఅధిక మందారు. కొందరు సభ్యులు విదేశాంగ విధానాన్ని సమర్థించారు. మరికొందరు విదేశాంగ విధానంలోగాని, యితర విధానాలలోగాని పూర్తిగా విజయాన్ని పొందలేదనడం నిజం. మనం ముందున్న సమస్యలు యిబ్బందులు ఎదుర్కోబోతున్నాం. ఇక్కడ ఇప్పటికి ఎదుర్కోబోతున్నాం. నిటి ప్రమంద మూల సమస్యలను మన కాలంకన్నా పరిశీలిస్తే మన సమస్యలు విభిన్నమైనవి కావని అనగానాని కొనుచు.

నేటి ప్రపంచ పరిస్థితిలోనుండి యే సమస్యలనూ వేరుచేయలేము. అందు లన దిన్నసమస్యకూడ విడ్డవ కావచ్చు.

నేను ప్రపంచంలో జరుగుతున్న ముఖ్యమైన మార్పులను శ్రీ నెహ్రూ ప్రస్తావించి అవి వివిధకార్యకలాపాలపై ప్రభావంచూపుతున్నవని అన్నారు. మిరు ఏవిధంగానైనా వీటిని యెదుర్కోవచ్చు- అభివృద్ధినిగాని ఒక్కనాలజీ అనిగాని పిలువవచ్చు- అవి చివరకు అణుబాంబు, హైడ్రోజన్ బాంబులిచ్చి కనుగొను ఉపయోగించడం వరకూ చారితీయవచ్చు.

ముఖ్యంగా హైడ్రోజన్ బాంబును ప్రస్తావించి అదేమన్నాలకీ అభివృద్ధిలో ఒకఅంశమని శ్రీ నెహ్రూ అన్నారు. అదనేవలం అధికసంఖ్యాక ప్రజానీకాన్ని హతమార్చడానికి ఉద్దేశింపబడలేదు. అది వారి శాస్త్రీయ నాగరికతలో మెట్టాలకి అభివృద్ధిగా పరిగణింపబడుతుంది.

ఆశక్తికి మానవత్వానికి మధ్యగల సంబంధం చాల క్రొత్త అంశమని ఇది లోగడ ఆలోచనాశక్తి ముఖ్యంగా మిలటరీ ఆలోచనను మార్చివేయునని అయినన్నారు. ఈ నూతన అంశంవలన లోగడయుద్ధం పైవాయిపడిన గ్రంథాలన్నీ యిప్పుడు అసంగతం. దీనిని ప్రజలు కూడ గుర్తించారు. కాని తాము దీనికి అతీతులయితేగాని రాజకీయ ఆలోచనాశక్తి పక్షపాతం కలతపెందునని వారు గుర్తించలేదు. అది ఆర్థిక సంబంధమైన ఆలోచనాశక్తిని కూడ కలత పరచివేస్తుంది- అన్నీ నేను పాతబడాయినవి.

ప్రస్తుత మానవజాతికి లభించే ఆలోచనాశక్తి ఎక్కువగా పెనవాంచుటంవలన పాత కాలపు రాజకీయ, సైనిక, ఆర్థిక భావాలు చాలావరకు మరుగుపడాయినవని శ్రీ నెహ్రూ అన్నారు. మనం నూతన నశకానికి అనుగుణంగా నర్దుబాటు చేసుకొంటే నేగాని ఈనూతనపోటీలవల్ల ప్రయోజనాన్ని మనంపొందలేము- నూతనముగా సంభవించగల వి మా దాన్నుండి తప్పించుకోలేము.

ఈనూతన అభివృద్ధిలోని ఫలితాలలో ఒకటి గౌణ్యం, దౌర్జన్యం పద్ధతులు నిరుపయోగమైనవి.

యుద్ధం, నిరాయుధీకరణ ప్రశ్నలను ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "ప్రజలు గతంలో అనేక సంవత్సరాలుగా నిరాయుధీకరణ విషయమై చర్చించారు. కొందరు సజాయితిగలవారు యుద్ధమున్నగు వాటికన్నా స్వస్తిచెప్పాలనుకృషిచేశారు. అధమం యుద్ధం వచ్చే అవకాశాన్ని తగ్గించాలని ప్రయత్నించారు. కొందరు యుద్ధం తమకు లాభాన్ని చేకూర్చి విజయాన్ని కలిగింపగలదని భావించడంవలన యున్న దూరదృష్టిపై ఒడంబడక కుదరలేదు. అందువలన వారు నిరాయుధీకరణకున్నుతిందలేదు.

"కాని అధునిక యుగంలో యుద్ధం విజయానికి దారితీయదని స్పష్టపడింది. తర్కవాదం ప్రకారం చూస్తే యుద్ధాలు కొనాలు లేవనిచెప్పవచ్చు. కాని ఉద్రిక్తత, ద్వేషం, భయం మున్నగునవి ఎన్నో ఉన్నవి.

శ్రీ నెహ్రూ పైవిషయాలదృష్ట్యా ఈసమస్యపై యుద్ధం, దౌర్జన్యంలేని విధంగా పరిష్కారం కనుగొనబడాలని అన్నారు. జీవితంలోను, సమాజములోను అనేకవివాదాలు ఉన్నా యని ఎవరూ భావించరాదు. దౌర్జన్యము కేవలం నాశనాన్నిమాత్రమే కలిగింపగలదు. దౌర్జన్య విధానం కొనసాగిందినంక కొలం విషమస్థితి తప్పదని అయినన్నారు.

ఇండియాతో రష్యా వాణిజ్యం

మికోయాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 29

భారతదేశపు వాణిజ్యపరిస్థితిలో ఏమాత్రం పోటీపడకుండా భారతదేశార్థికస్థితికి సాధ్యమైంత వరకు ప్రోత్సాహకరంగా ఉభయ దేశాల మధ్య వర్తక వ్యాపారాలను నిర్వహించడానికి సోవియట్ రష్యా ప్రభుత్వం కృతనిశ్చయమైందని నిన్న కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇచ్చిన విందు సందర్భంలో మాట్లాడుతూ సోవియట్ ఉపప్రధానిమికోయాన్ తెలియబరిచారు.

అందుకనే సోవియట్ రష్యా భారతదేశంలో తయారయ్యేవస్తువులను తమదేశంనుండి తెచ్చి పోటీగా అమ్మదలుచుకోలేదనీ, తద్వారా భారతదేశం ఏవస్తువులను ముడిసరుకునుఎగుమతి చేయదలచిందో వాటినే కొంటుందని మికోయాన్ వివరించారు-

ఎక్బోటే నాగపూర్ ప్రయాణం

హైదరాబాద్, మార్చి 29

విద్యాశాఖామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే నేడు నాగపూర్ వెళ్ళారు- విరు మార్చి 31 వ తేదీన విమానములో హైద్రాబాదుకు తిరిగి రాగలరు-

వి. డబ్ల్యు. డి. డిమాండు

అసెంబ్లీలో ప్రతిపాదన

హయిద్రాబాదు, మార్చి 29

రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రి డాక్టర్ జి ఎస్. మేల్కోటేహయిద్రాబాదు రాష్ట్రములోని ఇంజనీర్లు పరిసర రాష్ట్రాల ఇంజనీర్లకు ఏమాత్రం తీసిపోరని వాదించారు.

వీరు వి. డబ్ల్యు. డి. యొక్క రు- 17న్నర లక్షల డిమాండ్లకాసన సభలో ప్రతిపాదించారు. వీనికి ప్రతిపక్షాల సభ్యులు 50 కోతతీర్మానాల ప్రతిపాదించారు.

నేను అగ్నిహోత్రుణ్ణి

అసెంబ్లీలో డా॥ మేల్కోటే

ధాలెంజి

హైద్రాబాద్, మార్చి 29

తన బావమరదిని ఫీఫ్ ఇంజనీర్ హోదాకు తీసుకొన రావడంలో పి-డబ్ల్యు-డి- మంత్రి బంధు ప్రీతిని ప్రదర్శించాడని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించడంపై కార్మికమంత్రి ఇది అంతా వట్టి అభూతకల్పనఅని ఈ విషయమై విచారించుటకు ఒక కమిటీనవేసి ఆరోపణలు యదార్థమని తేలిన బహిరంగంగా తనను శాల్చి వేయవచ్చునని నేడు శాసనసభలో డా॥ మేల్కోటే ప్రకటించారు.

హైద్రాబాద్ మునిసిపాలిటీ

1956-57 బడ్జెట్

హైద్రాబాద్, మార్చి 29

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేటి సాయంత్రం 1956-57 సంవత్సరపు బడ్జెట్‌ను చర్చించినది. ఇందు రు- 102 లు నామ మాత్రపు లోటుకలదు- అంచనా వేయబడిన మునిసిపల్ ఆదాయంలు. 7151436, వ్యయం రు- 7 53538. కార్పొరేటర్ల సమావేశానికి మేయర్ మహబూబ్ అహ్మద్‌ఖాన్ అధ్యక్షత వహించారు- మునిసిపల్ బడ్జెటును స్టాండింగ్‌కమిటీ చైర్మెన్ అయ్యాచారి ప్రతిపాదించారు.

శ్రీ ఫరీద్ అన్సారీ

హయిద్రాబాదు, మార్చి 29

కొత్తఢిల్లీలోని ప్రజా సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యాలయ జాయింట్ సెక్రటరీ శ్రీ ఫరీద్ అన్సారీ రేపు హయిద్రాబాదుకు వస్తున్నారు. వీరు హయిద్రాబాదు రాష్ట్రంలో దాదాపు పదహేను రోజులు పర్యటిస్తారు- స్థానిక పి-ఎస్. పి. యూనిట్లు వీరికి తగు స్వాగతమివ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నాయి.

డి. ఎన్. మిశ్రా

హైద్రాబాద్, మార్చి 29

కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ శాఖ రేషన్ అడ్‌హాక్ కమిటి అధ్యక్షుడు మరియు సభ్యులు డి. ఎన్. మిశ్రా ఇన్‌కంటాక్స్ కమీషనర్ (హైద్రాబాద్ ఆంధ్ర)గ సోమాజిగూడాలో గల పన్నాలాల్ పిట్టీ ఇంట 30 వ తేదీ సాయంత్రం 5 గంటలకు విందు చేస్తారు. వీరు రిటైరు కానున్నారు.

అమృతం పన్ను హెచ్చింపుద్వారా రు.35 లక్షల ఆదాయం

రాష్ట్రశాసన సభచే సవరణ బిల్లు ఆమోదం

హయిద్రాబాదు, మార్చి 29

రాష్ట్రశాసనసభ నేడు హయిద్రాబాదు జనరల్ సేల్సుటాక్సు (సవరణ) బిల్లును ఆమోదించినది. ఇదికొన్నివస్తువులపై ప్రస్తుతంవసూలుచేయబడుతున్నఅమ్మకంపన్నుహెచ్చింపుకు. కొత్తగా మరికొన్ని వస్తువులపై విధింపుకు ఉద్దేశింపబడినది.

ఈ శాసనం ద్వారా సేల్సుటాక్సుపై ప్రస్తుతం అన్న రు.30 లక్షల ఆదాయం రు. 35 లక్షలకు పెరుగగలదు.

ఇది పన్ను మినహాయింపు లిస్తున్నందు రొటేసు కొన్ని రకములకన్నా పెన్సిళ్లు వాటి మీదుగను తినేసేవి పుస్తకాలలో రూపాయికి మూడు పాయిలా చొప్పున పన్నును విధిస్తున్నది. ఇక నమూనుపై బహుస్థాయిలో రూపాయికి మూడు పాయిలా పన్ను తీసుకొనబడుతుంది. ఇక్కడ తయారయ్యే సారాపై బాండెడ్ వేర్‌హౌస్ కాక మూడు పాయిలకు మాముగా తొలిస్థాయిలో రూపాయికి ఆరు పాయిలు వసూలు చేయబడుతుంది. దేశీసారాపై రూపాయికి రెండు అణాలు తొలి స్థాయిలో వసూలు చేయబడగలదు. ఇప్పుడు తొలి స్థాయిలో తొమ్మిదిపాయిలు విధ స్థాయిలలో మూడు పాయిలు వసూలు చేయబడుతున్నది. పరిశ్రమ రెట్లు గలపెట్టె రెండుఅణాలు లేకతక్కువ ఖరీదుతున్న వాటిపై ఒకఅణాకుమాముగా అణా మూడు పాయిల పన్ను రూపాయికి చేయబడగలదు.

కోర్సు మరియు మీడియం మిల్లు వస్త్రం లేక మరుగుగ్గాలపై నేసినది గజం రు 2/4/- విలువగలదా తొలి స్థాయిలో రూపాయికి ఆరు పాయిలు తర్వాత స్థాయిలలో మూడు పాయిలు మరియు ఇంతకన్నా తక్కువఖరీదుగల వస్త్రాలపై బహుస్థాయిలో మూడు పాయిలు ఫైన్ సూపర్ ఫైన్ వస్త్రాలపై ధర ఎంత ఉన్నప్పటికీ తొలిస్థాయిపై రూపాయికి ఆరు పాయిలు తర్వాత స్థాయిలలో మూడు పాయిలు వసూలు చేయబడగలవు.

వి. బి. రాజు (కాంగ్రెస్) ప్రతిపాదించిన రంగనవరణల ఆర్థిక మంత్రి వినాయకరావు విద్యాలంకార్ అంగీకరించారు. అందువలన ప్రభుత్వం కిరోసినాయిల్‌పై తొలి స్థాయిలో మూడు పాయిలు మరియు ఇతర స్థాయిలలో మూడు పాయిలు పన్నుగా వసూలు చేయబడుతుంది. ఇదివరకు రూపాయికి మూడుపాయిలుచొ. ప్రకారంగా కొత్తగా పన్నును గజానికి మూడురూపాయిలకన్నా తక్కువ ఖరీదుగల చేనేతవస్త్రాలపై పన్నును చేయదలచి ఉండెను. వీనిపై ప్రభుత్వానికి రు. 20 లక్షల ఆదాయం వచ్చేది.

బిల్లు ప్రథమ పరిశీలనలో ప్రతిపక్ష సభ్యులు ప్రస్తుతం ఆహార ధాన్యాల ధరలు పెరుగుతున్నవి కావున క్రొత్తగా పన్నులు వేయడం కూడదని తీవ్రంగా విమర్శించారు.

వి- డి. దేశ్‌పాండే పన్నుల విచారణ కమిటి ఆహార ధాన్యాలపై రూపాయికి ఒక పాయి అమ్మకం పన్నును చేయవచ్చునని సిఫారసు చేయగా ఇప్పుడు మూడు పాయిలు చేయడం జరుగుతున్నదని, అవసర వస్తువుల ధరలు పెరగడాన్ని నిరోధించుటకు ప్రభుత్వం తగుదర్యాప్తును కొనాలని కోరినాడు.

క్రొత్త పన్నులన్నీ బీదలపైననే వచ్చి పడగలవని అన్నారు.

వి. బి. రాజారావు అవసరమైన ఆహారధాన్యాలు మరియు వస్తువులపై ధరలు పెరగరాదని అన్నారు. కె. వెంకటరామారావు పి-డి-ఎఫ్ ఆహార ధాన్యాల ధరల పెరుగుదలవల్ల ఉభయ తరగతి ప్రజల దుస్థితి ఎక్కువైనదని అన్నారు.

బి-డి-దేశ్‌ముఖ్ సిగరెట్లపై పన్నును హెచ్చింపడంవల్ల ఈ భారం కార్మికులపై పడగలదని తెలిపారు.

పి. వాసుదేవ్ సిమెంటుపైపన్ను తగ్గించాలన్నారు.

ఆర్థికమంత్రి చర్చకు సమాధానమిస్తూ మందులు రోస్టెంపై అమ్మకం పన్ను లేకుండుటవల్ల వ్యాపారస్థులు తమ్ముకు మార్గాల అనుసరించి లాభాలు తీసుకొనుటవల్ల వీనిపై పన్నులు వేయవలసివస్తున్నదని మన దేశంలో ఇతర దేశాలకన్నా పన్నులు సరసంగానే ఉన్నవని తెలిపారు. ఏకస్థాయి పన్నుకన్న బహుస్థాయి పన్ను అవశ్యకమని ఆర్థిక మంత్రి సమర్థించారు.

30 నుండి 40 వేల టన్నుల బియ్యం విడుదల

త్వరలో ధరల పరిస్థితి బాగుపడగలదని వ్యవసాయ మంత్రి ఆశాభావం

హైద్రాబాద్, మార్చి 29

1949-55 మధ్యలో హైద్రాబాద్ నికింద్రాబాద్ నగరములందు ఒక వెయ్యి; తొమ్మిదివందల విలువదాల్లు అస్తులు కొండశీక అస్తులుగా ప్రకటింపబడినవని పునరావాస మంత్రి డా॥ చెన్నారెడ్డి గారు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

ఇంకా 218 అస్తులు కొండశీక అస్తులుగా ప్రకటింపబడవలసిఉన్నవి

శ్రీహరి వేసినమరోప్రశ్నకు శ్రీ రెడ్డిగారు 1954-55 లో హయిద్రాబాదు రాష్ట్రంలో బియ్యంఉత్పత్తి 539733 టన్నులు మాత్రమే జరిగిందని అనగా నిర్ణయింపబడినప్రమాణముకన్నా 601 వేల, 14వందల టన్నులనీ, వచ్చే కొలదినెలల్లో 30 వేలనుండి 40 వేలటన్నుల బియ్యం విడుదల చేయబడగలవని ఇక ఆహారధాన్యాలధరలు తగ్గగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

జి- హనుమంతరావు వేసినప్రశ్నకు కార్మికమంత్రి సమాధానమిస్తూ హయిద్రాబాద్ నగరంలో 12540 మంది, నికింద్రాబాద్‌లో 6859 పారిశ్రామిక కార్మికులు కలరని తెలిపారు.

1955-56లో రైతులకు క్రొత్తగా తకావీవస్తులు ఇవ్వబడలేదని ఒక ప్రశ్నకు సమాధాన మివ్వబడినది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయములో ఇంకా ఈసడన వివరాలు ఇవ్వబడినవి:-

1550 గ్రామాలకు మందులపెట్టెలు యివ్వబడినవి. 1954-55 లో జి- పి- ఆస్పత్రులందు 1840 ఇన్‌డోర్; 6131 ఔట్‌డోర్ పేషెంట్లకు చికిత్స చేయబడింది. వీరిలో 301మంది మరణించారు. 2107మంది బాగుఅయినారు.

పారిశ్రామిక ప్రదర్శకం జరిగిన సందర్భంలో హాస్పిటల్ కెల్పేర్ కమిటీ 2419 మందిని పరీక్షించింది. వీరిలో 437 మంది స్త్రీలు కలరు. ఫీజుగా రు 2419 లు వసూలుచేయబడినవి. ఏడాదిపొడవునా ప్రభుత్వం ఈస్కీమునుఅమలుపరచడమస్తున్నది నాందేడ్ జిల్లాలో 3503 మంది కుష్ఠురోగులుఉన్నారు. వీరిలో 902మందికి వ్యాధి 28 శాతం మాత్రమే కలదు.

నాటకకళాబోధనకు పాఠశాల

నెలకొల్పడానికి సంగీతనాటక పరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 28

సంగీతనాటక పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ నాటకగోష్ఠిలో ప్రసంగిస్తూ నాటకకళను బోధించడానికి ఒక పాఠశాలను నెలకొల్పాలని పరిషత్తు నిర్ణయించినదన్నారు.

దీనికై ఒక నిర్దిష్ట ప్రణాళికను రూపొందించడానికి త్వరలో ఒకకమిటీ నెలకొల్పబడుతుందని ఆమె ప్రకటించారు- నృత్య, నాటకసంస్థలనెలకొల్పాలనే సూచనను ఆ కమిటీ పరిశీలిస్తుందని ఆమె ప్రకటించారు.

కేంద్రప్రభుత్వంలో సాంస్కృతిక శాఖ మంత్రాంగాన్ని నెలకొల్పాలని డా॥ ముల్కరాజ్ ఆనంద్ చేసిన సూచనను శ్రీమతి కమలాదేవి వ్యతిరేకించారు. ప్రభుత్వం ప్రారంభిస్తే ఏ సాంస్కృతిక ఉద్యమమూ పురోగమించలేదని ఆమె అన్నారు.

ప్రభుత్వ సాంస్కృతిక కార్యకలాపాలను నిపుణులతోకూడిన నలభైసంఘాలకు విడుదలని లేకతగినదబ్బును ఇచ్చి సాంగీతనాటక పరిషత్తులాంటి స్వయంపోషకమైన సంస్థల్ని నెలకొల్పాలని ఆమె అన్నారు.

1954 లో మానసికవైద్యశాలలో 515 కేసులు చేరదీయబడినాయి. 1955 లో 192 మందికి చికిత్స చేయబడింది. రాష్ట్రంలో 34 స్టేషనరీ మరియు 171 పశువైద్యశాలలుకలవు

రోడ్డు ప్రమాదాలు

అసెంబ్లీలో ఉపమంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 29

1954- 55 సం॥లలో జాతీయ నిర్మాణ కార్యక్రమములలో పోలీసు వారుకూడ సహకరించారని నిన్న శాసనసభలో ఒక సభ్యుడు చేసిన ప్రశ్నకు సమాధానంగా హోమ్ శాఖ ఉపమంత్రి శ్రీ శ్రీనివాసరావు ఎక్లేకర్ చెప్పారు.

పోలీసులు వివిధరకములైన పాఠశాల నిర్మాణములు, రోడ్ల నిర్మాణము, కూలిపోయిన బావుల నిర్మాణములు మున్నగు కార్యక్రమాలను బీదర్, గుల్బర్గా, మెదక్, నిజామాబాద్, పర్భనీ, ఉస్మానాబాదు, బీదు, రాయచూర్, ఔరంగాబాదు, నాందేడ్, నల్గొండ, ఆదిలాబాద్, వరంగల్లు, కరీంనగర్, ఖమ్మమ్, మహబూబ్‌నగర్, హైదరాబాదు జిల్లాలలో చేశారు.

హైదరాబాదు రాష్ట్రంలో 24 బస్సుడిపోలున్నాయనీ అందులో 7 డిపోలు మరాట్వాడా ప్రాంతములలో నున్న వనికూడ మరో ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు.

1954లో ప్రయాణ ప్రమాదాలు 911 జరిగాయనీ 1955లో 1367 జరిగాయనీ ఈ రెండు సంవత్సరములలో వరుసగా 113,127 మంది మరణించారనీ, వరుసగా 5,7 మందికి 67 మందికి గాయములు తగిలాయనీ శ్రీ ఎక్లేకర్ అసెంబ్లీలో తెలియబరిచారు-

(ఎ-ఎన్-ఎస్)

రవీంద్రుని శతాబ్ద్యుత్సవం

జాతీయ స్థాయిలో జరుప నిశ్చయం

న్యూఢిల్లీ, మార్చి 29

1961 మే నెలలో రానున్న రవీంద్ర కవీంద్రుని శతాబ్ద్యుత్సవం దేశమంతటా భారీయెత్తున జరుగగలదని తెలుస్తున్నది.

సాహిత్య అకాడమీ కార్యవర్గం సమావేశమై జాతీయస్థాయిలో యీ శతాబ్ద్యుత్సవం జరుపవలెనని తీర్మానించింది. ఈ సమావేశానికి ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహించారు. శతాబ్దికి కార్యక్రమం ఒకటి తయారు చేయబడుతున్నది.

(యు- పి- ఐ)

నేడే చూడండి. నేడే చూడండి.

రమ్యమైన 2 వ వారం

బిశాలాంధ్రంతటా విజయయాత్ర సాగిస్తున్న

ప్రతిభా వారి

'ఏదినిజం?'

(తెలుగు)

దర్శకత్వం: బాలచందర్.

ఈ రోజు రెండు ఆటలు మాత్రం. 6-0 మరియు 0-30.

శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-0, 6-0 మరియు 9-30.

ప్యారమౌంట్

సికింద్రాబాద్.

సాగర్

హైద్రాబాద్.

చౌదరి

వరంగల్.

(పూర్ణా రిలీజ్)

మన్మథ నం॥ ఫాల్గుణ బ॥ దవితి
సా. 6-40 విళా. సా 4-10
రా. వ. 8-28 మొ; 10-11 వరకు.

విద్య

పూర్వం భోజనానికి నడిచి, మాన రక్షణకు అంత వస్త్రం దొరికితే గురువు సంతృప్తి జెంది విద్యాభ్యాసం చేయించే వాడు. నేడు విద్య బజారులో ప్రవేశించినది.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3281

1956 మార్చి 30

శుక్రవారము

స్టాలినిజం

ఈమధ్య సోవియట్‌రష్యాలో స్టాలిన్‌ను గురించి వ్యతిరేక ప్రచారం సాగుచుండడము బయటి ప్రపంచానికి ఆశ్చర్యకారకంగానే ఉంది. ఇప్పటి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ స్టాలిన్ పద్ధతిని నిరసిస్తూ 20 వ పార్టీ కాంగ్రెసులో కావించిన విధాన ప్రకటన సోవియట్ రష్యాలోనే ఆశ్చర్యాన్ని కలిగించింది. కొన్ని చోట్ల ప్రజలు తిరుగబడ్డారు కూడా. ప్రభుత్వం వారిని అణచివేసినట్లు వార్తలు వచ్చాయి.

అయితే, స్టాలిన్‌ను గురించి సోవియట్ రష్యాలో యిప్పుడు ప్రభుత్వం నిరసనభావం పూనడానికి కారణమేమిటి? ఇది అసలు కమ్యూనిస్టుపార్టీ అధికార నిర్వహణ విధానంలోని ఒక ప్రధానమైన కీలకాంశమని ఇటీవలి సోవియట్ చరిత్రను పరిశీలించిన అవగతము కాగలదు. స్టాలిన్ తర్వాత మాలెంకోవ్ గతి యేమైనది, బెరియా యేమైనాడు? మన మధ్యలేని కీర్తిశేషులను గౌరవించు తత్వము కమ్యూనిస్టు పార్టీ అధికార విధానమునందు లేదనిపించును. అంతియే కాక కమ్యూనిస్టుపార్టీ అధికార నిర్వహణ విధానము అవకాశవాద తత్వమునకే ప్రాతినిధ్యము నొసంగును గాని సిద్ధాంతములకు, నిజములకు కాదు. అందుకు పూజ్య బాపూజీని గురించి సోవియట్‌రష్యాలో యిదివరకు జరిగిన ప్రచారము, తర్వాత మన దేశంతో సాన్నిహిత్యము అవసరమైన వెంబడి జరుగుతున్న ప్రచారము తార్కాణంగా గైకొనవచ్చును.

రష్యాలోనిది కూడ పార్టీ ప్రభుత్వమే అయినప్పటికీ, అది నియంతృత్వవిధానమును అనుసరించుననిఎల్లరునూ విశ్వసించిన విషయమే. దాని బాగోగుల చర్చ అనవసరమైనను ఇటీవల స్టాలిన్‌మీదకూడ కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న ప్రచారము విస్మయమును కల్గించుచూ కమ్యూనిస్టుపార్టీ అధికార నిర్వహణ విధానపు వ్యవహారమును ఆలోచింప వలయునన్న కుతూహలమును కల్గించును.

మన భారతీయ విధానము ప్రకారము చనిపోయిన వారిలో చెడుగులున్నప్పటికీ వాటిని మరచిపోయి 'కీర్తిశేషులు' గనే పరిగణించుట సంప్రదాయము. బ్రతికియున్నప్పుడెట్టి రాజకీయములను నడిపినను చనిపోయిన పిమ్మట వ్యక్తిని సాధారణముగా విమర్శించుటకు మన హృదయము లంగీకరింపవు. దీనికి మన పారలౌకిక ఆధ్యాత్మిక వాతావరణమే కారణము. దీనికి సూటిగా భిన్నమైనది కమ్యూనిస్టు తత్వము. భౌతికాదర్శము, ప్రకృతానుసరణము తప్ప కమ్యూనిస్టు విధానమునకు వేరొకదృష్టి అక్కరలేదు. ఎప్పటికి యేవిధమున పార్టీ అధికారమును నిలబెట్టుకొనవలయునో ప్రయత్నించుటయే దాని ప్రధాన కార్యక్రమము.

అదే కార్యక్రమము యీనాడు స్టాలిన్‌ను విమర్శించుటలో ప్రతిఫలించుచున్నది. స్టాలిన్ మరణించినందుకు అశ్రుసారస్వతమునుసృష్టించిన ప్రతిరచయితయు యీనాడు స్టాలిన్‌లోని లోపములనే ఏరవలసిన స్థితి సోవియట్ రష్యాలో ఏర్పడినది. అందుకు స్టాలిన్ ప్రభుత్వమునందు విశ్వాసముంచిన రష్యన్ ప్రజలకు బహుశా ప్రస్తుత ప్రభుత్వమునందు అంత విశ్వాసముంచవలసిన ఆవశ్యకతలేని పరిస్థితి రష్యాలో యేర్పడియుండవచ్చును. స్టాలిన్ గొప్పవాడు, ఆయనంతటివాడు లేడు అని వ్యక్తి ఆరాధనకు పూనుకొని ప్రస్తుతాధినేతలను స్టాలిన్‌ముందు దిగదుడుపుగా రష్యన్ ప్రజలు భావించునంతటి పరిపాలనా హైన్యము రష్యాలో ఏర్పడియుండుటయే ప్రభుత్వస్థాయిలో స్టాలిన్ నిరసనోద్యమానికి మూలమగుటయైన ఆశ్చర్యములేదు. ప్రస్తుత ప్రభుత్వము నిలబడవలయును, ప్రస్తుత నాయకులను ప్రజలు గౌరవించవలయును అనినచో వేనుకటి వారిని తెగనాడవలసియే యుండును. అదే యీనాటి రష్యన్ కమ్యూనిస్టుపార్టీ కావించుచున్నది. పార్టీ అధికార నిర్వహణలోని కీలక విధానము తప్ప ఆనాడు మంచివాడైనా స్టాలిన్ యీనాడు చెడ్డగా మారవలసిన అవసరముండదు. ఒకవేళ ఆనాడే చెడ్డవాడైనప్పటికీ కీర్తిశేషుడైన అప్పటి స్టాలిన్‌ను దేశవ్యాప్తంగా ఈనాడు నిరసించవలసిన ఆవశ్యకతయు కనిపించదు.

బ్రతికియున్నంత కాలము స్టాలిన్‌కొరకుజరిగిన వీరపూజ, వ్యక్తి ఆరాధన సబబైయీనాడు ఘోర పాతకమగునా? కాదు. వ్యక్తి ఆరాధనను తొలగించు సిద్ధాంతమును ప్రజలముందుంచి ఎప్పటి కప్పుడు పార్టీ అధికార నిర్వహణాధికారమును నిలబెట్టుకొనుటయే యిప్పటి స్టాలిన్ వ్యతిరేకతకు మూలమని విశ్వసించుటలో అసత్యముండదు.

ఇందువల్ల సోవియట్ చరిత్ర యెన్ని తీరుల యెన్ని సారులు మారినను మనము ఆశ్చర్యపడవలసిన అవసరము లేదు. ఒకనాడు గొప్ప నాయకుడు మరికొన్నాళ్ళకు దేశద్రోహిగా చిత్రించబడుట సోవియట్‌రష్యాలో అలవాటే. అధికారయుతంగా యిటువంటి రాజకీయ మార్పులను తెస్తూ వీటికి 'విమర్శ-ఆత్మ విమర్శ' అను శీర్షిక తగిలించుటకూడ కమ్యూనిస్టుపార్టీ నిర్వహణ విధానమందు పరిపాటియైన అంశమే.

వ్యక్తిగా స్టాలిన్ ప్రభావం తుడిచివేత

ప్రస్తుతం రష్యాలో సాగుతున్న కొత్తపద్ధతి ఛాయలు

మాస్కో, మార్చి 29

మాజీ ప్రధాని జోసెఫ్ స్టాలిన్ వ్యక్తి నాయకత్వాన్ని గురించి ప్రస్తుత సోవియట్ కమ్యూనిస్టు పెద్దలు గర్హించి బద్దంగా నిరసించినట్లు కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక ప్రావడా ప్రకటించింది. గత మాసంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 20 వ సమావేశం మాస్కోలో జరిగినప్పుడు నాయకులందరూ ఏకగ్రీవంగా స్టాలిన్ తత్వాన్ని దుయ్యబట్టినమాట నిజమేనని ప్రావడా వ్రాసింది. ఇందుకు సంబంధించిన పార్టీ కార్యదర్శినికి తాకృశ్చేవ్ రహస్యనివేదిక వృత్తాంతం ప్రావడా పత్రిక ప్రస్తావించలేదు.

చాలాకాలంగా స్టాలిన్‌తత్వంలో పడి స్టాలినిజానికి అలవాటుపడిన సోవియట్ ప్రజలకు తిరిగి విజ్ఞాన బోధచేయడానికి తలపెట్టిన ప్రచారోద్యమంలో యీ ప్రావడా వ్రాత మొదటి ప్రయత్నమని తెలుస్తున్నది.

స్టాలిన్‌లోఉన్న నరకుకన్న ఎక్కువ ఉన్నట్లు వర్ణించి ఆయనను మానవాతీతుణ్ణిచేస్తూ జరిగిన ప్రచారాన్ని ప్రావడా తన వ్యాసంలో విమర్శించింది. అటువంటి అభిప్రాయాలు రష్యన్ ప్రజలలో పాదుకొనిపోయినట్లు ప్రావడా వ్రాసింది.

అసలు స్టాలిన్ పార్టీనుండి అభినందనలు పొందవలసినవాడే, కార్మికులకు బంధువే, అంతర్జాతీయ కార్మికోద్యమాన్ని నిర్వహించినవాడే అయినా యీ అన్ని విషయాలూ ఆ ఒక్క వ్యక్తివల్లనే జరిగాయంటూ గొప్పతనము మహిమను ఆ వ్యక్తికి చేకూర్చడం వ్యక్తిఆరాధనకు దారితీయడం పనికిరాదని ప్రావడా పత్రిక వ్యాసంలో పేర్కొనబడింది.

స్టాలిన్ దుడుకుపిండం, ఆయన దగ్గర వినయం ఉండేదికాదు. తనలో ఉన్న లోపాలనెయితరులలోకూడా సాధ్యమైనంతవరకూ ప్రోత్సహించాడు అని ప్రావడా పత్రిక వ్రాస్తూ స్టాలిన్ తన కృషిద్వారా దృఢాభిప్రాయంద్వారా పార్టీమీద గొప్ప ప్రభావాన్ని వదిలాడని ప్రశంసించింది.

ప్రజలకు తమ నాయకులనుఎన్నుకొనే హక్కు ఉన్నదని లెనిన్ ప్రతిపాదించిపోయిన సిద్ధాంతాన్ని పేర్కొని ప్రావడా పత్రిక సామూహికనాయకత్వంగాని, సోషలిస్టు ప్రజాస్వామ్యంగాని నాయకుల పాత్రను, వారి బాధ్యతను కాదన్న సంఘటన లేదని వ్రాసింది. ఆసామూహిక నాయకత్వాన్ని పునరుద్ధరించాలని తలపెట్టినట్లు ప్రావడా స్థిరపరిచింది. వ్యక్తి ఆరాధనవల్ల ప్రజాజీవిత రంగాలన్నింటా చెడు ప్రభావాలుపడ్డాయనీ ఇందువల్ల తప్పులన్నీ మూతబడిపోయి నిజాలు కూడా పైకిరాకుండా అణగిపోయాయి. ఇదివ్యవసాయ రంగంలో చాలా ప్రభావం కనబరచింది. కాబట్టి యీ వ్యవసాయరంగాన్ని సంస్కరిస్తూన్నాంఅని ప్రావడాపత్రిక వ్రాసింది-

స్టాలిన్ స్వీయచరిత్రలో విప్లవకాలంలోని సేనానివహం ఇతర వ్యక్తులు చేసిన గొప్పత్యాగాలకుతగిన విలువ ఇవ్వబడలేదు. స్టాలిన్ గొప్పతనం మాత్రమే ప్రతిబింబించింది. దీన్ని ఎడిట్ చేయడంలో స్టాలిన్ స్వయంగా పాల్గొన్నాడు. తర్వాత స్టాలిన్‌నుఆకాశానికెక్కిస్తూఫిల్ములు సారస్వతం తయారయ్యాయి. అందువల్ల యీవ్యక్తి ఆరాధనను తుడిచిపెట్టాలనుకున్నాం అని వ్రాసింది.

ఇంతమాత్రాన స్టాలిన్ పేరు రహస్య చరిత్రలోతుడిచివేయబడడంమాత్రం జరుగదని ప్రావడా పత్రికహామీ యిచ్చింది. (యు.పి.ఐ)

ఎం.పి. లతో మికాయన్ చలోక్తులు

న్యూఢిల్లీ, మార్చి 28

నేటి సాయింత్రం పార్లమెంటు సభ్యులతో సోవియట్ ఉప ప్రధాని మికాయన్ చాలకులాసాగా గడిపారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా పార్లమెంటు హౌస్‌లో మికాయన్ గౌరవార్థం విందుచేశారు, ఇంతకు ముందు మికాయన్ లోకసభలో విదేశాంగ వ్యవహారాలపై జరిగిన చర్చను గమనించారు.

మికాయన్‌స్పీకర్ శ్రీ అనంతశయనంఅయ్యంగార్ లోకసభకార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విధానాన్ని ప్రశంసిస్తూ "మీరు సభను బాగా నిర్వహించారు. నియంతగా మీరక్కడ కూర్చుంటారు"అని కరచాలనంచేసి నవ్వుతూ అన్నారు-

శ్రీఅయ్యంగార్: కాదు. నేను ప్రజాస్వామ్యవాదిని.

మికాయన్: నరే ప్రజాస్వామ్య నియంత! (మరిన్ని నవ్వులు)

శ్రీనెహ్రూ మరియు సిన్హామికాయన్‌కు పార్లమెంటులోని వివిధ పక్షాల నాయకులు తదితర ప్రముఖులన్ని పరిచయంచేశారు- శ్రీనెహ్రూ శ్రీహరీంద్రనాథ్ ఛటోపాధ్యాయను పరిచయంచేస్తూ ఆయన ముంచి కవి అనీ, ఇండో- సోవియట్ మైత్రిపై పద్యంవ్రాశారనిఅన్నారు. శ్రీఛటోపాధ్యాయ ఆపద్యాన్ని చదివేసరికి హర్షధ్వానాలు మిన్నుముట్టినవి.

వెనుకటి రహస్య ఫైళ్లు

రష్యాలో చరిత్రకారులకు చూపిస్తారట

మాస్కో, మార్చి 29

రష్యా,మధ్య ఆసియా రిపబ్లిక్కులలోని సోవియట్ ప్రభుత్వ ఆంతరంగిక వ్యవహారాల ఏజన్సీలకు చెందిన రహస్యపు ఫైళ్ళన్నీకూడా చరిత్రకారుల ఉపయోగార్థం బహిరంగపరచబడగలవట. అంటే చరిత్రకారులకు వాటిని పరిశీలించే అవకాశం యివ్వబడుతుంది.

ఇటీవలజరిగిన పార్టీ కాంగ్రెస్‌లోతీసుకోబడిన నిర్ణయాల పరికారం పాతకవి లెక్కట్లభాండాగారికులు సమావేశమై యీవిషయాన్ని ఆలోచిస్తున్నారని టాస్ వార్తాసంస్థ భోగట్టా.

బుద్ధజయంతికి రైల్వే సౌలభ్యాలు

లోకసభలో శ్రీఅలగేశన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 29

కేంద్ర ప్రభుత్వ ట్రాన్సుపోర్టు శాఖ ఉపమంత్రి శ్రీ అలగేశన్ శ్రీ హెచ్-ఎన్. ముఖర్జీ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ గ్లాస్గోడాల్స్‌వద్ద గతనెల ప్రారంభంలోకొందరు భారతనౌకాదళ సభ్యులు చనిపోయినపరిస్థితుల్ని గ్లాస్గో పరిశీలన కోర్టు దర్యాప్తుచేసిందని తెలిపారు-

బుద్ధజయంతి సందర్భంలోవిదేశీ సందర్శకులకురైల్వేలలోసౌలభ్యాలు కల్పించబడునాయని శ్రీవీరాస్వామి అడిగిన ప్రశ్నకు జవాబుచెబుతూ శ్రీ అలగేశన్ ఇలాఅన్నారు.

అవసరమైతే గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ తదితర మెయిల్‌బండ్లను జయంతి ఉత్సవాల సందర్భంలో సాంచిలో నిలపడం జరుగుతుందని ఆయనన్నారు.

పాలస్తీనాలో ఉద్రిక్తత

భద్రతాసమితి చర్చ

న్యూయార్క్, మార్చి 29

పాలస్తీనాలోని ఉద్రిక్త పరిస్థితిని సెక్రటరీ జనరల్ డాగ్ హామర్‌షల్డ్ వ్యక్తిగతంగా సర్వేజరపాలని అమెరికా చేసిన ప్రతిపాదనను చర్చించడానికి విశ్వరాజ్యసమితి భద్రతా సంఘ సమావేశం నిన్న ప్రారంభమైనది.

సమితి ఈజిప్టు, సిరియా, ప్రతినిధుల వాదాల్ని విన్నతరువాత చర్చ వచ్చే సంగళవారానికి వాయిదా పడింది. సమావేశానికిబ్రిటిష్ ప్రతినిధి సర్ పియర్సన్‌డిక్సన్ అధ్యక్షత వహించాడు.

అమెరికా ప్రతిపాదన యొక్క ఉద్దేశాల్ని అమెరికా ప్రతినిధి వివరించారు.

ఇజ్రాయిల్, సిరియా. ఈజిప్టు, జోర్డాన్, లెబనాన్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రైలు ప్రమాదాల్లో మరణాలు

1955 లో 3931 మందిట

న్యూఢిల్లీ, మార్చి 29

1955 వ సంవత్సరంలో ప్రమాద వశాత్తు రైళ్ళ కిందపడి మరణించిన వారి సంఖ్య 3931 మంది అని నేడు అధికారికంగా వెల్లడింపబడింది.

ఎక్కువగా చనిపోయినవారి సంఖ్య తూర్పురైల్వేలో చనిపోయారు. వారి సంఖ్య 979 తర్వాత స్థానం రైలు ప్రమాదాలలో ఉత్తరరైల్వేకు లభించింది. ఆరైల్వేలో ప్రమాదాలవల్ల మరణించినవారి సంఖ్య 826.

(యు.పి.ఐ)

ఉభయదేశాల సంబంధాలూ దృఢతరం కాగలవు

కలకత్తాకు పయనమైన సోవియట్ ఉపప్రధాని మికొయాన్ విశ్వాసం

న్యూఢిల్లీ, మార్చి 29

న్యూఢిల్లీలో తాను భారత ప్రభుత్వాధికారులతో జరిపిన సంప్రదింపులు సంతృప్తికరంగా ఉన్నాయనీ ఉభయ దేశాలమధ్య సంబంధాలు మరింత దృఢతరం కాగలవని విశ్వసిస్తున్నాననీ సోవియట్ ఉపప్రధాని అనాస్టాస్ మికొయాన్ యీఉదయం పాలం విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ తెలియబరిచాడు.

మికొయాన్ యీవేళ ఢిల్లీనుండి కలకత్తాకుబయలు దేరాడు. కలకత్తా నుండి ఆయన రేపు ఉదయం రంగూన్ ప్రయాణమై వెళ్ళుతాడు.

పాలం విమానాశ్రయంలో సోవియట్ ఉపప్రధాని మికొయాన్ ఒక ప్రకటన కావిస్తూ ఇలా వివరించారు:

'నాకు భారతదేశమన్నా, భారతీయులన్నా ఎల్లప్పుడూ ఒక ఉన్నతాభిప్రాయంఉంది. నేను స్వయంగా భారతదేశానికివచ్చి భారత నాయకులతో ముఖ్యంగా ప్రధాని నెహ్రూతో ముచ్చటించిన అనంతరం భారతదేశాన్ని గురించిన విన్నగింపరాని ప్రభావం నా హృదయం అచ్చొత్తుకొనిపోయింది. భారతనాయకులతో నా చర్చలు నన్ను పూర్తిగా సంతృప్తి పరచాయి. ఉభయ దేశాలమధ్య సంబంధాలు మరింత దృఢతరంకాగలవని విశ్వసిస్తున్నాను: ఢిల్లీ ప్రజలకు, భారతదేశ పౌరులందరికూ నా వీడ్కోలు ఆనందాన్ని అందజేస్తున్నాను.'

మికొయాన్‌కు విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరాగాంధి, టి.టి. కృష్ణమాచారి, డా॥ సయ్యద్ మహమూద్, సత్యానందకౌసుగో, కె.డి. మాలవీయ, మెస్నికోవ్, ఇతర రాయబార ప్రముఖులు వీడ్కోలిచ్చారు.

(యు-పి-ఐ)

ఒరిస్సాకు 5 కోట్ల లోటు బడ్జెట్

జె

భువనేశ్వర్, మార్చి 29

ఒరిస్సా శాసనసభలో 1956-57 బడ్జెటు 10 రోజుల చర్చలతర్వాతంతరం నిన్న ఆమోదింపబడింది.

బడ్జెట్ అంచనాల ప్రకారంఆదాయంకన్న వ్యయం 5.6 కోట్లు ఎక్కువఉంది.

[illegible] నుండి

త్వరలో నిర్మాణం పూర్తి కాగలదని లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 29

జమ్ము-కాశ్మీర్‌లోని బనిహాల్ కనుమలో నిర్మించబడుతున్న నేల సొరంగంనిర్మాణం నిర్ణీత సమయంలోనే పూర్తి కాగలదని యిప్పటికి దీనికై 23.67 లక్షలు ఖర్చు చేయబడ్డాయని నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో రవాణా శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ అలగేశన్ తెలిపారు.

ఈసొరంగం నిర్మాణానికి 3 కోట్లు ఖర్చవుతుంది.

మొత్తం దేశానికంతకూ ఒక కేంద్రీయ భూగోళ పరిశీలనా కేంద్రాన్ని స్థాపించే విషయం ఆలోచించబడుతున్నట్లు మరో ప్రశ్నకు డిప్యూటీ మంత్రి రాజ బహద్దర్ జవాబిచ్చారు. రెండేళ్లపాటు అన్ని కేంద్రాలనుండి పరిశీలనల ఫలితాలను పరిశీలించిన తరువాత యీ అబ్జర్వేటరీ ఎక్కడ ఏర్పరచేదీ నిర్ణయిస్తారట, అబ్జర్వేటరీకి అవసరమైన పరికరాల సేకరణకు రెండో పంచవర్ష ప్రణాళికలో అవకాశం ఏర్పాటు చేయబడిందట కూడా.

మార్కెటింగ్ ఇన్స్పెక్షన్ డైరెక్టొరేట్‌వారు భారతీయ వాతావరణానికి అనుకూలమైన కేంద్రీపశు వధశాలను ఏర్పాటుచేసేందుకు ఒక పరిశీలనా సంస్థాన్ని ఏర్పరచాలని సూచించినట్లు ఒక ప్రశ్నకు నేటి లోకసభలో వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. పి జైన్ జవాబిచ్చారు అది సరేగాని, జంతువులను బాధలేకుండా చంపే విధానం ఏమున్నా ఉన్నదాఅని ఒకరు ప్రశ్నించగా 'నాకు అహింసాత్మకంగా పశువును చంపే పద్ధతి తెలియదు'ని మంత్రి నవ్వుల మధ్య జవాబిచ్చారు.

సంయుక్త మహారాష్ట్ర ఉద్యమం ఆగదు

మాజీ మంత్రి డా॥ నరవానే ప్రసంగం

పూనా, మార్చి 29

బొంబాయి మాజీ మంత్రి సంయుక్త మహారాష్ట్రానుకూల కాంగ్రెస్ వాదుల పరిషత్తు అధ్యక్షుడునగు డా॥ టి. ఆర్. నరవానే గత రాత్రి ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ బొంబాయి, బెల్గాం, కార్వార్‌లతో పాటు సంయుక్త మహారాష్ట్రం ఏర్పడేవరకూ శాంతియుత సమరం సాగుతూనేఉంటుందనిస్పష్టపరిచారు.

ఒకవేళ పార్లమెంటులో ప్రస్తుత రీతిగా బొంబాయిని కేంద్ర పాలిత ప్రాంతంగా నడుంచి రాష్ట్రాల పునర్నిర్మాణం బిల్లు ఆమోదింపబడినప్పటికీ బొంబాయి లోడి సంయుక్త మహారాష్ట్రానికి శాంతియుతాందోళన సాగింపడం మాత్రం ఆగబోదని డా॥ నరవానే అన్నారు.

గత రాత్రి డా॥ నరవానేకు పౌర సన్మానం జరిగింది.

ఈసందర్భంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ డా॥ నరవానే సంయుక్త మహారాష్ట్ర ఉద్యమం భారత ప్రజాస్వామ్య ఉద్యమ భాగమే నన్నారు. బొంబాయిలోని మహారాష్ట్ర ప్రజలు చాలా అక్రమంగా ప్రవర్తించారని ఆరోపణలు చేస్తున్న విషయ మాయన ప్రస్తావించి యిది నిరూపించబడలేదు బహిరంగ విచారణను జరిపించి నిరూపించవలసిందిగా ఆయన కోరారు. బొంబాయి నగరం మహారాష్ట్రులకు దక్కకుండా చేయాలని మురార్జీ దేశాయి కుట్రలు పన్నినట్లు కూడా మాజీ మంత్రి నరవానే ఆరోపించారు. ఈరకమైన రాజకీయ ప్రవర్తనవల్ల ప్రజలలో అధిక సంఖ్యాకులు మురార్జీదేశాయిమీద తమ అభిప్రాయాన్ని పలు తెరంగుల వెలువరించి ఉన్నారని కాబట్టి ప్రజాస్వామ్యమందు నమ్మకమున్న వ్యక్తిఅయితే ముఖ్యమంత్రి పదవికి దేశాయి రాజీనామా ఇవ్వాలనీ డా॥ నరవానే అన్నారు.

(యు-పి-ఐ)

హరికథా కాలక్షేపము

హైదరాబాద్, మార్చి 29

30-3-56, 31-3-56 వ తేదీలలో సాయంకాలము 6-30 గంటలకు శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయ భవనమునందు బ్రహ్మశ్రీ చీరాల బాలకృష్ణదాసుగారు "అధ్యాత్మ రామాయణము" హరికథా గానము చేయుదురు.

అయ్యవారి పల్లెకు తపాలా బట్వాడా అసౌకర్యాలు

ఆర్యా!

మా గ్రామమున 1955 జనవరి 27వ తేదీన ఒక పోస్టాఫీసు స్థాపింపబడినది. ఆనాటినుంచి అక్టోబర్ మాసాంతము వరకు మా గ్రామం గ్రామాంచి ఆఫీసుకు అకౌంటుఆఫీసుగ 'కొల్లాపురం సబ్ ఆఫీసు' ఉండెను. అప్పుడు దిన పత్రికలు, ఇతర విధములైన ఉత్తర ప్రత్యుత్తరములు చేరుటలో ఒకరోజు ఆలస్యమగుచుండెను. అందువలన అకౌంటు ఆఫీసును 'మదనాపురము'నకు మార్చవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుతూ తమ పత్రికలో వ్రాసియుంటిమి.

అందుపై డిపార్టుమెంటువారు మాకోరికను మన్నించి నవంబరు 15 వ తేదీనుంచి 'మదనాపురము'నే అకౌంటు ఆఫీసుగ మార్చిరి. ఈ పనికి కల్గించినందులకు ప్రజలము ఎక్కువగా సంతోషించి త్వరగా టపాలుఅందుకొనుచుంటిమికాని ఈ సంవత్సరం జనవరి 15 వ తేదీనుంచి టపాలు సక్రమముగ అందక, పూర్వం కొల్లాపురంనుంచి వచ్చు దానికన్న ఆలస్యమగుచున్నది. మదరాసునుంచి,హైదరాబాదునుంచి వచ్చు దినపత్రికలు, జాబులు మదనాపురమునకు అదేరోజు సాయంత్రంలోగ చేరును. అని న్యాయముగ మరునాడు ఉదయం 7 గంటలలోగా అచ్చటినుండి బయలుదేరి 11 గంటలకు గ్రామము జేరవలెను. కాని పైవిధముగ జరుగుటలేదు.

ఏరోజువచ్చిన టపాలును ఆరోజు అంపక మరునాడు మదనాపురంనుంచి పంపకము చేయుచున్నారు. ఇదేవిధముగ నీ మా గ్రామమునుంచి పంపబడే టపాలుకూడ అవసరముగ ఒకరోజంతయు అట పోలులో నిలిపివేయబడుచున్నది ఈ ఇబ్బందులు తీరవలెనన్న పోస్టులు డిపార్టుమెంటువారు ఈ కింద సుదాహరించిన రెండు సూచనలను సహృదయతతో స్వీకరించి అమలు జరుపవలెను.

అయ్యవారి పల్లె పోస్టాఫీసును అకౌంటు ఆఫీసుగ 'మదనాపురం'

అర్చటినుండి బస్సులు దేసు మెయిల్ బస్సుకు విధిగా అందియ్యవలెను.

అయ్యవారి పల్లెలోనే పోస్టల్ రన్నర్ కాపురముంటూ ఉదయం 7 గంటలకు ఇదటి టపాలు సంచి తీసుకొని, దారిలోయిందు అట ప్రోలు పోస్టాఫీసు సంచికూడ తీసుకొని మెయిల్ బస్సుకు అందించి, మదనాపురంనుంచి వచ్చిన టపాలు సంచుల తీసుకొని అటప్రోలులో ఇచ్చి అయ్యవారి పల్లెకు రావలెను.

ఇట్లు

శ్రీధర్ రామనాథ శర్మ

అయ్యవారి పల్లె.

రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లు అనువాదం

ఆర్యా!

రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లు తెలుగు ప్రతిని నిన్న రాష్ట్ర శాసన సభా సభ్యులకు అందజేశారు. అందలి అనువాదం ఎంత ఘోరంగా ఉందో చూడవలసిందే గాని వర్ణింపనలవి కాదు.

ప్రజలకు ఏమాత్రం పరిచయంలేని పదాలను, కొన్ని అనవసరమైన అచ్చ తెనుగు పదాలను ఉపయోగించడం వలన సామాన్య తెలుగు జ్ఞానంగల సభ్యులకు అసలు అర్థాన్ని గ్రహించ కాకుండా పోతున్నది. కొన్ని చోట్ల అచ్చ తెనుగు పదాలు ప్రయోగించి మరికొన్ని చోట్ల కౌన్సిల్ ఆఫ్ స్టేట్, ట్రావాన్కూర్ మున్నగు ఆంగ్ల పదాలను యథాతథంగా ఎందుకు వ్రాయడం జరిగిందో ఆ అనువాదకునికే తెలియాలి ఇకనుండి అయినా ప్రభుత్వం యిట్టి ముఖ్యమైన బిల్లుల అనువాదం సంతోషమైన వారిచే చేయించడం అవసరం.

ఇట్లు

హైద్రాబాద్ 29-3-956 | ఒక ఎం.ఎల్.ఏ.

మున్సిపాలిటీలో అపహరింపబడిన ధనం

హైదరాబాద్, మార్చి 29

హైదరాబాదు పురపాలక సంఘములో పన్ను వసూలుచేయు సెక్షన్‌లో 1950 సం॥ నుంచి రూ. 69,124-15-7 లు అపహరింపబడినవని ఒక ప్రశ్నకునికి సమాధానమిస్తూ శ్రీ గోపాల్‌రావు ఎర్రోటి నిన్న శాసనసభలో చెప్పారు.

వస్త్రాలను కొని ఆనందించండి

బనారస్, కాంజీవరం, కంచి, పెద్దాపురం- క్రేప్, జార్జెట్ చీరెలు, కన్నులు మరియు గుంటూరు, గద్వాల, వెంకటగిరి, సేలం, మధుర, కోయంబత్తూరు, ఇత్యాది గ్రామాదుల చీరెలు, మిల్లు, బిన్ని, పులన్, కోటింగ్ షర్టింగ్ల రకాలు.

సరసమైన ధరలపై విక్రయించబడును. దయచేసి ఒకసారి సందర్శించ ప్రార్థన.

ఇట్లు

నీలకంఠ్ నరసింలు

బట్టల వర్తకులు, కోఠివద్ద, సుల్తాన్ బజార్,

(A. A.) హైదరాబాద్-(వ)

నేడే సా॥ 3-30 గం॥

గొప్ప విడుదల.

గొప్ప సాహసములు, మంత్రతంత్ర వినోదములతో నిండిన

అద్భుత చిత్రము.

ఫిలిమిస్తాన్ వారు సమర్పించు

"ముసీంజీ"

నటవర్గము:- నలినజైవంత్, దేవ్ ఆనంద్,

నిరూపరాయ్, ప్రాణ్, అమిత, ఎస్.ఎల్. పూరి.

సంగీతము: ఎస్. డి. బర్మన్.

దర్శకత్వం: సుబోధ్ ముఖర్జి.

మనోహర్ సికింద్రాబాదు.

ఆటల సమయములు: 3-30, 6-30, 9-30 గం॥

ఫిలిమ్‌స్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా) లిమిటెడ్ విడుదల.

Screen.

6 వ సంయుక్త వారము.

షాపిక్చర్స్ వారి

"ఇంద్రసభ"

తా: చిత్రా, హీరాలాల్, అమిత, రూప్‌మాల, దిల్‌జిత్, రామ్‌సింగ్.

స్టేట్ పిక్చర్ హౌస్ సుభాష్

హైద్రాబాద్. హైద్రాబాద్. ముషీరాబాద్.

నేడు 2 ఆటలు: 6-30 మరియు 9-30 గం॥

(TruPix.) మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

మూర్ఖముచే వశము చేసుకొని వారిని ఎక్కువ పాటకు అమ్మివేయబడినట్టి గాథ.

ఫిలిమ్‌డన్ సమర్పించు

"జల్లాద్"

తారలు: మనవర్ సుల్తాన, వీన, నాసిర్, తివారి, ఎస్. నజీర్, గోప్. సంగీతము: నౌషాద్

ప్యారడైజ్ సికింద్రాబాద్.

యాకుత్‌మహల్ జియా

హయిద్రాబాద్. హయిద్రాబాద్.

ఫిలిమ్ షో రిలీజ్.

వలసపోయిన ముస్లింలు

గత ఆరు నెలలలో 74 గురు

న్యూఢిల్లీ, మార్చి 29

పశ్చిమ బెంగాల్‌నుండి పాకిస్థాన్‌కు 1.55 సెప్టెంబరు 26 నుండి గత ఆరు నెలలలో వలసపోయిన ముస్లిముల సంఖ్య 74.

నిన్న లోకసభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానమిస్తూ ప్రధాన నెహ్రూ యీ సమాచారం తెలియబరిచారు.

తత్పశ్చాత్ వలసపోయేవారిలో ఒక్కమైనారిటీవర్గాలకు మాత్రమే పరిమితమై ఉన్నప్పటికీ తూర్పు పాకిస్థాన్‌నుండి ముగ్గురు ముస్లింలుకూడా వలసవచ్చిన సంగతి యిటీవల బయల్పడినట్లుకూడా నెహ్రూ తెలిపారు. (యు.పి.ఐ.)

పినూ అమెరికా ప్రయాణం

జూన్ నెలలో

పారిస్, మార్చి 29

ఫ్రాంచి విదేశాంగమంత్రి క్రిస్టియన్ పీనూ జూన్ నెలలో అమెరికా స్టేట్ కార్యదర్శి జాన్‌ఫాస్టర్ డల్లెస్‌ను కలిసికొని చర్చలు జరుపుటకు వాషింగ్టన్ వెళ్ళుతాడని ఫ్రాంచి అధికారులద్వారా నిన్నటి రోజున తెలిసినది. కరాచీలో జరిగిన సీటో సభలలో డల్లెస్, పినూలు కలసినప్పుడు వాషింగ్టన్ ప్రయాణమును నిశ్చయించిరని ఫ్రాంచి అధికారవర్గములు తెలుపుతున్నవి.

(యు. పి. ఐ)

జటనగరాల వివరాలు

భాషలుమరియు మతాలరీత్యా

హయిద్రాబాదు, మార్చి 28

హయిద్రాబాదు,సికింద్రాబాద్ నగరాలలో భాషలు మరియు మతాల వారిగా జనాభా వివరాలను ఆర్థిక వాణిజ్యపరిశ్రమల ఉపమంత్రి విరూపాక్షప్ప లోకసభముందుఉంచారు.

1951 జనాభా వివరాల అనుసరించి హయిద్రాబాదు నగరములో 394812హిందువులు 419432ముస్లింలు 482 పార్శీలు 12597 క్రైస్తవులు కలరు. సికింద్రాబాదులో 169021 హిందువులు, 35479 ముస్లింలు, 968 పార్శీలు, 8234 క్రైస్తవులుకలరు- భాషలవారిగా హైద్రాబాద్ నగరంలో ఉర్దూమాట్లాడేవారు 418168, హిందీ మాట్లాడేవారు 36819, తెలుగు మాట్లాడేవారు 295323, మరాఠీ మాట్లాడేవారు 27274, కన్నడం మాట్లాడేవారు 10732, తమిళం మాట్లాడేవారు 8949 ఉన్నారు3 సికింద్రాబాద్‌లో ఉర్దూ వచ్చినవారు 6158, తెలుగు వచ్చినవారు-138437, మరాఠీ వచ్చినవారు 5330 కన్నడం వచ్చినవారు 1962, తమిళం వచ్చినవారు 23483 కలరు-

కాందిశీక విద్యార్థులకు స్టెనోగ్రఫీ శిక్షణ

న్యూఢిల్లీ, మార్చి 29

తూర్పు పాకిస్థాన్‌నుండి వచ్చిన 200 మంది కాందిశీక విద్యార్థులు, విద్యార్థినులు స్టెనోగ్రఫీలో శిక్షణ పొందే నిమిత్తం కేంద్ర పునరావాస మంత్రిత్వశాఖ లక్ష రూపాయలను మంజూరు చేసింది. వీరికి నాలుగు పశ్చిమ బెంగాల్ వ్యవస్థలలో ఒక యేడాదిపాటు శిక్షణ గరపబడుతుంది. (యు-పి-ఐ-)

సంయుక్త మహారాష్ట్రసత్యాగ్రహం

బొంబాయిలో అరెస్టులు

బొంబాయి, మార్చి 29

144వ సెక్షన్ ద్వారా ఊరేగింపులపై నిషేధ నియమములను ఉల్లంఘించినందుకు పోరాసాస్ పెట్ దగ్గర మహారాష్ట్ర వలంటీర్ల నాయకుడు, సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీకేశవ్‌గోర్ ఈయన నాయకత్వాన నడవబడు 12మంది సత్యాగ్రహులు అరెస్టు చేయబడ్డారు. ఈ అరెస్టుఅయిన సత్యాగ్రహులు వెంటనే పోలీసు కారులో తీసికొని పోబడ్డారు.

సంయుక్త మహారాష్ట్రానుకూల ప్రజానమూహం ఫ్లోరాఫౌంటెన్ దగ్గరకూడి బొంబాయి నగరం మహారాష్ట్రలో కలుపవాలి, బొంబాయి మంత్రివర్గం రాజీనామా లివ్వాలిఅని నినాదాలు చేసింది.

ఈరోజున అనేక జట్టులు సత్యాగ్రహము చేయుటకు సిద్ధముగా ఉన్నవి.

ఊరేగింపుల నిషేధచట్టము ప్రకారము శ్రీవసంత్ సులేచే నడుపబడుచున్న 10 మంది సత్యాగ్రహులు నినాదములు, ఊరేగింపులు చేయుట వలన ఫ్లోరాఫౌంటెన్ వద్ద అరెస్టు చేయబడినారు. ఈ సత్యాగ్రహులు బొంబాయినగరం మహారాష్ట్రలో కలుపాలని ప్లాకార్డులతో ఊరేగారు-

27వ తేదీన 144సెక్షనును, ఉత్సవముల నిషేధచట్టమును శ్రీ లక్ష్మీకాంతరావ్ చే నడుపబడుచున్న 8 మంది సత్యాగ్రహులు ఉల్లంఘించినందుకు నిన్నటిరోజున దోషులుగా పరిగణింపబడినందున 25 రూపాయలు జరిమానా కాని లేక ఏడురోజుల జైలుగాని, శిక్షలుగా వారికి వేయబడినవి.

చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటుదగ్గరకు వెళ్ళిన నేరస్తులు వారుచేసినది నేరమేనని ఒప్పుకొనిరి.

27 వ తేదీన సత్యాగ్రహమునకు పూనుకొనిన హిందూ రాజపార్టీ నాయకుడు శ్రీఎల్.జి ధట్టి,మరి4గురు సత్యాగ్రహులు వారుచేసినది నేరమేనని ఒప్పుకొనుటచే వారికందరికి ప్రత్యేకశిక్షలు విధించబడినవి.

(యు.పి.ఐ)

అంతర్జాతీయ బియ్యం కమిషన్

నవంబరులో కలకత్తాలో

సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 29

అంతర్జాతీయ బియ్యం కమిషన్ 5వసమావేశాన్ని నవంబరు 12నుండి 17వరకు కలకత్తాలో జరుప నిశ్చయించినట్లు నేడులోకసభ ప్రశ్నోత్తరాలసమయంలో వ్యవసాయమంత్రి శ్రీదేశముఖ్ తెలియబరిచారు.

అంతర్జాతీయ బియ్యం కమిషన్ సమావేశం ఏర్పాట్ల వ్యవహారాలను చూడడానికి నియమింపబడిన జాతీయ బియ్యం కమిషన్ వచ్చే నెల 17,18 తేదీలలో సమావేశమౌతుందట.

ఈఅంతర్జాతీయ బియ్యం కమిషన్‌లో 26 రాజ్యాలు సభ్యత్వం కలిగిఉన్నాయి. దానికయ్యే ఖర్చు కొంత అంతర్జాతీయ కమిషన్ భరిస్తుంది. అని శ్రీనంజాప్పారావు దేశముఖ్ అన్నారు.

అంతర్జాతీయ బియ్యం కమిషన్‌గాని, ఆహారవ్యవసాయ సంస్థగాని ఆయాదేశాల బియ్యం ఎగుమతి దిగుమతులపై అధికారం కలిగిలేవని కూడా ఆయన తెల్లడించారు-

(యు-పి-ఐ)

ఇండియా కుట్టు మిషన్లు

45 విదేశాలకు ఎగుమతి

అవుతున్నాయట

న్యూఢిల్లీ, మార్చి 29

భారతదేశంలో తయారైన కుట్టు మిషన్లు దాదాపు 45 విదేశాలకు ఎగుమతిఅవుతున్నాయని నిన్న లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో వాణిజ్యమంత్రి టి. టి. కృష్ణమాచారి తెలిపారు.

1954 లో దేశానికి అవసరమైన సంఖ్యకన్న ఎక్కువసంఖ్యలో ఉత్పత్తిఅయ్యాయని టారిఫ్ కమీషన్ అంచనావేసింది అనికూడా ఆయన తెలిపారు.

బెంగాల్- బిహార్ లీనీకరణ

రేడియో ద్వారా వివిధ దృక్పథాల ప్రచారానికవకాశం

న్యూఢిల్లీ, మార్చి 29

పశ్చిమబెంగాల్- బీహార్ లీనీకరణ విషయములో వివిధ దృక్పథములు కలవారు రేడియోలో ప్రసంగించుటకు బెంగాల్ శాసనసభ ప్రతిపక్షములప్రతినిధులకు అనుమతిఈయబడగలదని లోకసభలో సమాచార ప్రసారశాఖమంత్రి డా॥ బి. వి. కేస్కార్ ఒక ప్రశ్నకు సమాధానముగా నిన్న చెప్పారు.

లోకసభ ప్రశ్నోత్తరముల సమయములో బెంగాల్ కమ్యూనిస్టు సభ్యులు అయిదుగురు శ్రీ ముఖర్జీ నాయకత్వాన శ్రీ హెచ్. వి. కామత్ కలిసి బెంగాల్- బీహార్ లీనీకరణను సమర్థిస్తూ మార్చి 4 వ తేదీన బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ రేడియోలో ప్రసంగించిన విషయాన్ని గురించి ప్రశ్న వేయగా ప్రసారశాఖమంత్రి డా॥ కేస్కార్ సమాధానమిస్తూ ఆ ప్రసంగం విషయంలో బెంగాల్ ముఖ్యమంత్రి అనుమతినికోరగా అనుమతించబడిందని చెప్పారు.

రేడియోప్రసంగాలప్రాతప్రతులు పరిశీలిస్తారాఅని కొందరు కమ్యూనిస్టుసభ్యులడుగగా ప్రతి వ్రాతప్రతిని పరిశీలిస్తారుగాని ప్రధానమంత్రి పర్యవేక్షించదలిస్తే పరిశీలన ఉండదనీ వ్యక్తినిబట్టి పరిశీలన ఉంటుందనీ ప్రధాని చెప్పినట్లు జనాభిప్రాయం.

మిగిలినప్రశ్నలకు శ్రీకేస్కార్ సమాధానమిస్తూ, వివాదాస్పదమైన రాజకీయవిషయములమీద చర్చలకు రేడియోలో స్థానములేదని, కొన్ని ప్రభుత్వ విషయములు రేడియో ద్వారా వివరించాలంటే అనుమతించబడుతవని చెప్పారు.

రేడియోలో వాద వివాదాలకు అనుమతి ఈయబడదని, ఇప్పుడు ప్రత్యేకముగా పశ్చిమ బెంగాలు శాసనసభ ప్రతిపక్షసభ్యులచే పంపబడిన ప్రతినిధికి, రేడియోలో తన దృక్పథమును ప్రత్యేకముగా చర్చ చేయుటకు నిర్ణయించిన రోజున అనుమతి ఈ ఇబడుతుందనీ, రేడియోలో చర్చలు జరుపుటకు అనుమతిని కోరిన సభ్యులందరకు రేడియోశాఖామంత్రి డా॥ బి. వి. కేస్కార్ తెలియజేశారు.

(యు- పి- ఐ

గుజరాత్ రాజధానిగా అహమదాబాద్

ఎన్నిక కాగల సూచన

న్యూఢిల్లీ, మార్చి 29

ప్రతిపాదిత గుజరాతీ రాష్ట్రానికి అహ్మదాబాద్ రాజధాని అవుతుందని దాదాపు నిర్ణయమైపోయినట్లు యిక్కడసూచించబడుతున్నది-రాజధాని పోటీలోగల బరోడా, రాజకోటలలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పబడుతాయనితెలుస్తున్నది.

అహ్మదాబాద్‌కు కొన్ని మైళ్ళ దూరంలోగల నబర్మతి జైలులో ప్రభుత్వ ప్రధాన సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేయాలనే సూచనవుంది. ఈ జైలులో మహాత్మాగాంధీ,సర్దార్ పటేల్ చాలాకాలం గడిపారు. శ్రీమొరార్జీదేశాయ్ నిర్ణయానికి రాజధాని ఎన్నిక విడువబడింది.

అంత రహస్య సమావేశమా!

డల్లెస్-ఐక్ సమాలోచన.

వాషింగ్టన్, మార్చి 29

నిన్న అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, అమెరికా స్టేట్ కార్యదర్శి డల్లెస్‌లమధ్య జరిగిన 2 గంటలరహస్యసమావేశాన్నిగురించి వాషింగ్టన్‌లో ఎవ్వరూ నోరు మెదపడంలేదు. అంతా రహస్యంగానే ఉంది!

ఆసియారాజ్యాల పర్యటన ముగించుకొనివచ్చిన డల్లెస్‌తోఐసెన్‌హోవర్ నిన్న జరిపిన చర్చలు అత్యంత ప్రధానమైనవి కాగలవని ఇంతకు మునుపు ప్రచారం జరిగింది. సమావేశానంతరం ఇరువురూ తమ చర్చలనుగురించి పెదవి కదల్చనే లేదు! (యు.పి.ఐ)

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

శనివారం, మార్చి 31

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమవివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 జి. పార్థసారథి 7-45 కవి, 8 00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8 30 హెచ్. ఆర్. కుర్దూకర్, బృందం: భజన్ 8-45 మహమ్మదీ ముద్దీన్‌భాయ్: భజన్, గీత్ 9-00 ప్రసారనమాప్తి.

మ॥ 12-30 ఉస్తాదీగానే (రి), 12-50 మ. వా, 1-00 శా. నవనీతం రాజులు వీణ, గాత్రము 1-30 ఎన్. కేశ: వేణువు 1-50 శా. వా, 2-00 ప్రసారనమాప్తి:

సా॥ 5-30 పి. ఆల్బ్రెడ్ విక్టర్: గీతాంజలి 5-45 పి. కువ్వస్వామి: వయోలిన్ 6-00 క. శా, 6-30 భావతరంగ (రి), 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామఫోను గీతావళి: పి. ఆల్బ్రెడ్ విక్టర్ 7-00 శా. వా, 7-15 గ్రామఫోను పదాలిక లో ప్రజలు పాల్గొనుట ప్రసంగము వివరణవీధి సమీక్ష వార్తలు, అభిప్రాయాలు బజారుధరలు వాతావరణము 7-45 హెచ్. ఆర్. కుర్దూకర్, బృందం 8-00 ఇంగ్లీషులో పుస్తక సమీక్ష 8-15 మహ్మద్ అజీముద్దీన్ ఖాన్: భజన్, గీత్ 8-30 కుమారి ఇందిరాదేవి: భజన్, భజన్ 8 45 హెచ్. ఆర్. కుర్దూకర్, బృందం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) శాస్త్రీయ సంగీతము పినాయకరావ్ పటర్ధన్ 11-00 ప్రసారనమాప్తి.

నాగపూర్‌లో 40 గుడిసెలు దగ్ధం

200 మందికి నిరాశ్రయత

నాగపూర్, మార్చి 29

ఈ మధ్యాహ్నం స్థానికంగా బోరియాపురా మొహల్లాలో జరిగిన అగ్నిప్రమాదంవల్ల 40 గుడిసెలు దగ్ధమై 200 మంది నిరాశ్రయులయ్యారు.

ఈ యేడాది వేసవికాలం ప్రారంభమైనతర్వాత జరిగినయీమొదటి అగ్నిప్రమాదంవల్ల 15 వేలు నష్టమైనట్లు అంచనా వేయబడింది.

ఒక గుడిసెలోని ప్రొయ్యిమండి రాజుకొన్న నిప్పు రవ్వలవల్ల యీ అగ్నిప్రమాదం సంభవించిందట. మంటలు ఉవ్వెత్తునలేచి కొన్నిమైళ్ళ దూరానికూడా కనిపించాయి. ఈ ప్రమాదసమయంలో నే గాలి సుడిగుండం రావడంతో మంటలుతీవ్రతరమై ఆప్రాంతంలోని గుడిసెలన్నింటినీ కాల్చివేశాయి.

(యు- పి- ఐ)

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం

జెనీవా, మార్చి 29

విలియం మిచెల్ నాయకత్వాన అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం త్వరలో దూరప్రాచ్య దేశాలలోని రెడ్‌క్రాస్ వ్యవస్థలను పరిశీలించడానికి పర్యటనపై బయలుదేరుతుందని ప్రకటించబడింది.

ఈ పర్యటనా సంఘం న్యూఢిల్లీ, పెకింగ్, టోకియో, సియోల్, హ్యాంగ్‌యాంగ్, సింగపూర్, జనిలా, జకార్తాలలో జరుగుతుంది.

(యు-పి-ఐ)

సాధనావారి "సారిబాదిసల్సా" ఔషధమును భంగపర్చిన నేరం

శక్తిఔషధాలయ పై ఇంజక్షన్ జారీచేయబడినది

సాధనా ఔషధాలయ లిమిటెడ్ వారి అర్జీపై ప్రతివాది యొక్క అక్షేపణలనువిని తీర్పు యిచ్చేటంతవరకు అర్జీదారు యొక్క ట్రేడ్‌మార్కు "సారిబాదిసల్సా"ను ఉపయోగించుటను ఆపుదలచేయుచూ, శక్తి ఔషధాలయ డక్కా లిమిటెడ్ వారిపై డక్కాజిల్లాజడ్జి తాత్కాలిక ఇంజక్షన్ జారీచేసియున్నారు.

శక్తి ఔషధాలయ, డక్కా లిమిటెడ్ వారుగాని, వారి ఏజెంట్లు లేక ఉద్యోగస్థులు గాని పిటీషనరు యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు "సారిబాది సల్సా" నుపయోగించుట నిలువవలసిందిగా కోరుతూ, సాధనా ఔషధాలయ లిమిటెడ్ తరఫున ఒక అర్జీ జిల్లాజడ్జినుండు దాఖలుచేయబడినది అర్జీలోఉదాహరించిన సాధనా ఔషధాలయమునకు బ్రాంచీలు ప్రపంచమంతటా కలవనియు అవిగత 42 సం॥ లుగా ఆయుర్వేద ఔషధముల తయారీ చేస్తున్నట్లున్నూ అర్జీలో చెప్పబడినది. 1911 సం॥ లోనో లేదా సమీపకాలంలోనో, యితరములతో పాటు "సారిబాదిసల్సా" అనే ఒక ఉత్తమగుణమునిచ్చు ఔషధమును కనిపెట్టి, తయారుచేసి అమ్ముతున్నట్లున్నూ, ఆ "సారిబాదిసల్సా" పాకిస్థాన్, హిందూ దేశములలో ప్రసిద్ధిపొంది, 'సారిబాది సల్సా' పేరు అవగాహన సాధనావారి తయారు అని ప్రతీతి కల్గిందనియూ, 'సారిబాదిసల్సా' 1940 సం॥ ట్రేడ్‌మార్కు చట్టంక్రింద రిజిష్టరుచేయబడి, తదనంతరం వర్ణితకాలములో ఆ రిజిస్ట్రేషన్ పునరుద్ధరింపబడుచు వచ్చిందనియు చెప్పబడింది.

ప్రతివాదిగా వున్న కంపెని ఈ మధ్యకాలంలో "సారిబాద్యారిష్ట" అనే పేరుక్రింద ఒక ఔషధమును తయారుచేసి అమ్ముతూ, పిటీషనరు యొక్క "సారిబాదిసల్సా" ఔషధమునకున్న మంచి తమ ఔషధమునకు దక్కాలనే, దురుద్దేశ్యములోను "సారిబాదిసల్సా" ను ఖరీదు చేసే ప్రజలను మోసం, గందరగోళము చేయుటకై "సారిబాద్యారిష్ట" అనే తమ ఔషధము యొక్క పేరుతోపాటు "సారిబాదిసల్సా" అనే పేరును జతపర్చి పోర్టరీగాను అనుచితంగా నుపయోగించుతూ వారి ఔషధమును అమ్ముతున్నాడని పై అర్జీలో ఉదాహరించబడినది. ఇదిపిటీషనరు యొక్క రిజిష్టర్డ్ ట్రేడ్‌మార్కును భంగపరచు నేరమని, ఈ పరిస్థితులలో దావా అంతిమనిర్ణయం తేలేవరకు ప్రతివాదిపై తాత్కాలిక ఇంజక్షన్ అర్థరిస్వవలసిందిగా పిటీషనరు తన అర్జీలో కోరారు.

సదరు పిటీషను విచారణకురాగా, డిఫెండెంటు అయిన శక్తిఔషధాలయ, డక్కా లిమిటెడ్‌వారు అర్జీలోని హంతములపై తమ ఆక్షేపణలు తెలియజేయుటకు అవసరమైన కాగితములన్నియు, కలకత్తాలో ఉన్నవనియు దానికిగాను 3 వారములు గడువు కావలయుననియూ అలా గడువు యిచ్చుటవలన తాత్కాలిక యింజక్షన్ అర్థరిచ్చుట అలస్యమైనప్పటికి పిటీషనుకు డిఫెండెంటునుండి నష్టపరిహారము పొందే అవకాశముండి యున్నందున, తమకు పైగడువు యిప్పించవలసిందిగా ఒక దరఖాస్తు పెట్టినారు.

డిఫెండెంటు గడువుకై పెట్టిన అప్లికేషనులోని విషయాలను వ్యతిరేకించుతూ, ఇంజక్షను యిచ్చుటలో ఆలస్యమైనచో, యీ దావా వేయుటలోని ఉద్దేశ్యమే నెరవేరదని పిటీషనరు వాదించిరి.

పిటీషనరు వాదించిన దానిలో నిజమును గుర్తించి, జిల్లాజడ్జి తమ తీర్పును యీ క్రిందివిధంగా యిచ్చియున్నారు. ఇది అత్యవసరంగా పరిష్కరించవలసిన విషయమునిన్నీ వ్యవధి యిచ్చినచో పిటీషనరుకు తీరని నష్టం వాటిల్లగలదనియూ, డిఫెండెంటుకు అధికంగా మందులు తయారుచేసి తమ బ్రాంచీలకు పంపించే అవకాశము, పరిస్థితి ఎక్కువగా కన్పడుతున్నది గనుక డిఫెండెంటును అదుపులో వుంచుటకు సాధ్యమగానిదనియు చెప్పిరి.

డిఫెండెంటు అక్షేపణలపై అంతిమతీర్పు యిచ్చేటంతవరకు, న్యాయనిర్ధారణకు వీలుగా, తాత్కాలిక ఇంజక్షన్ యిచ్చుట సమంజసమని యోచించి, తనమనుగుణంగా పై ఆర్డరును జారీచేసినారు

మిస్టర్ ఎ. కె. యమ్. బాకర్, బార్-ఎట్-లా, తూ॥ బెంగాల్ అడ్వొకేటు జనరల్, మిస్టర్ బీపీనచంద్రసేన్, అడ్వొకేట్ మరియు మిస్టర్ అమూల్యకుమార్ బోస్, ప్లీడర్ పిటీషనర్‌తరఫున వాదించిరి.

నేటి రాత్రి నేటి రాత్రి

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్.

"రాజు - పేద"

(తెలుగు)

తా; ఎన్. టి. రామారావు, రేలంగి, జమున, లక్ష్మీరాజ్యం.

రాజేశ్వర్ టాకీస్ సికింద్రాబాద్.

నేడు; 2-30, 6-0, & 9-30 గం॥

నేటి రాత్రి 12 వ సంయుక్త వారము. నేటి రాత్రి

రోజుకు రోజుకు ప్రఖ్యాతి గాంచుచున్నది. ప్రతి పాట పాతి సీను మిమ్ములను జ్ఞాపకముంచుకొనునట్లు చేయును.

బి. ఆర్. ఫిల్మ్స్ వారి

'ఏక్ - హి- రస్తా'

తారాగణం: అశోక్ కుమార్, మీనాకుమారి, జీవన్.

దర్శకత్వము: బి. ఆర్. చోప్రా.

దిల్‌షాద్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాదు.

ఆట సమయములు: 3-30, 6-30, 9-30 గం॥ ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్

సెంట్రల్ రైల్వే

పర్వత స్టేషన్‌లకు

కన్సెషన్ రిటర్న్ టికెట్లు

1956 ఏప్రిల్ మొదటి తేదీనుండి అక్టోబరు 31 వరకు 1, 2, 3 తరగతులకు కన్సెషనల్ రిటర్న్ టికెట్లు ఒకటిన్నర సింగిల్ జర్నీ రేటుపై రైలుపోర్టర్ కొరకు మరియు రోడ్ పోర్టర్ కొరకై రెండు సింగిల్ జర్నీ రేటుపై సెంట్రల్ రైల్వే యొక్క అన్ని స్టేషన్‌ల నుండి పఠాన్‌కోట్ (కాశ్మీర్) సిమ్లా, సోలాన్, ధరంపూర్, (పంజాబ్) డేరాధూన్, కాథ్‌గోడామ్ (నైనీతాల్ కొరకు) దార్జిలింగ్, కుర్‌సెంగ్, షిల్లాంగ్, అబురోడ్ (పూంబు అబుకొరకు) ఊటకమండ్, కూనూర్, కొడైకెనాల్‌రోడ్, కోడైకెనాల్ రోడ్ ఎజ్జెనా సిరియా (పచ్చమల్లై స్టేషన్‌లకు 150 మైళ్ళ లేక అంతకు ఎక్కువ దూరంపై ఇవ్వబడగలవు. యీ మునుపటి సంవత్సరాల కన్నా ఎక్కువ 12 సంవత్సరాలకు, లోపు పిల్లలకు పరియోజనులకు తీసుకొనే టికెట్లరేటులో నగమే తీసుకొన బడుతుంది. టికెట్లు ఇవ్వబడిన తేదీనుండి మూడు నెలలపాటు ఉపయోగించుకొనవచ్చును. ప్రయాణము మధ్యలో ఆగడం అనుమతింపబడదు.

పూర్తి వివరములు ఆయా స్టేషన్ మాస్టర్లనుండి పొందవచ్చును.

సరిక్రొత్త

అందమైన

ఫిలిమ్స్

(ఫోన్ నం. 6258) సికింద్రాబాద్

వారి

చీరెలు

గోలకొండ పత్రిక

చందా వివరములు

(ఆదివారపుసంచికతో సహా)

	రు. అ. పై
సంవత్సర చందా ...	25-0-0
అర్ధ సంవత్సర చందా ...	13-0-0
మూడుమాసాల చందా ...	6-12-0
[illegible] వారికు ...	0-1-6

ఇతర దినములు 1 అణా

ప్రకటన రేట్లు

కాలావల్ ప్రకటనలు:-

కాలమంగుళం ఒకంటికి ... రు. 4/-

కాంట్రాక్టు ప్రకటనలు:

1:1 అం॥ పైబడిన ... 2-0-0

కాంట్రాక్టు స్థలముఒక సంవత్సరంలోగా వినియోగించుకొన వచ్చును.

సిరల్, కంపెనీ ప్రాస్పెక్టస్ రైల్వే న్యూనిసిపల్ మరియు ప్రభుత్వ ప్రకటనలకు కాలం అంగుళం ఒకంటికి రు. 6/- చొ॥ చార్జి చేయబడును మొదటి పేజీకి 25% అదనము. మొదటి పేజీకనీసము స్థలము 2 అం॥ X 2 కాలములు.

ఇయర్ పేజెస్

(సైజు 2X2 అం)

ప్రకటన ఒకటికి

కాలావల్ రు. 8/-

కాంట్రాక్టు

సం॥ కనీసము 2 ప్రకటనలు రు. 6/-

మేనేజరు

గోలకొండ పత్రిక

హైదరాబాద్-(దక్కన్)

పాలేరు వ్యవసాయక్షేత్రము

కాగుబ్బా బుచ్చయ్య గారి

వేంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం॥ 4941

(కల్దారు కేట్లు)

హైదరాబాద్ 29-3-56

120 కేట్ల పల్లా ఒకంటికి

కొత్తబియ్యం కొ॥	52-0-0	52-8-0
పెంబర్లు కొ॥	53-8-0	54-0-0
సాంబర్లు కొ॥	56-0-0	57-0-0
సాంబర్లు తొ॥		67-0-0
నూకలు	40-0-0	42-8-0
సరంగల్ సాంబర్లు	68-0-0	70-0-0
కందులు పెద్దవి	45-12-0	46-0-0
కందులుచిన్నవి	39-8-0	41-0-0
మినుములు	57-8-0	58-0-0
సెనగలు	40-0-0	40-8-0
పెల్లం	35-0-0	40-0-0
తెల్లజొన్నలు	44-0-0	47-0-0
మిరపకాయలు	150-0-0	250-0-0
పసుపు	115-0-0	125-0-0
పెసర్లు	36-0-0	45-0-0
చింతపండు కొ॥	34-8-0	46-0-0
కుసుమలు	47-8-0	48-0-0
తెల్లనువ్వులు	80-0-0	105-0-0
ఇలాచిలు చి॥ (నం॥ 1 కి)		57-8-0
లోధస్ శక్కరి (నం॥ 1 కి)		90-0-0
ఆముదాలు		55-0-0
పెద్దకందిపప్పు	57-0-0	58-0-0
చిన్నకందిపప్పు	51-0-0	53-0-0
శనగపప్పు	48-0-0	49-0-0
పెసరపప్పు	58-0-0	60-0-0
మినుపపప్పు	85-0-0	82-0-0
లంకపిండి		47-0-0
ధనియాలు	78-12-0	82-8-0
వోము	51-6-0	56-4-0

12 కేట్ల కుడుము

అల్లం	6-0-0	7-0-0
యాల్లగడ్డ	4-0-0	6-8-0

వెనుకటికన్న ధైర్యత్యాగాలు ఎక్కువ అవసరం

మధ్య ప్రదేశ్ గవర్నర్ డా॥ పట్టాభి ఉద్బోధ

నాగపూర్, మార్చి 29

భారతీయులందరు జీవన స్థితిగతుల సమృద్ధిపరచి సర్వసౌఖ్యసమన్వితమైన సమాజాన్ని సృష్టించడానికి స్వాతంత్ర్య సమర కాలంలో జరిపిన త్యాగాలున్నాన ధైర్యంకన్న ఎక్కువత్యాగాలు ధైర్యమూ అవసరమని యీ ఉదయం మధ్యప్రదేశ్ ప్రణాళికా త్రిదినోత్సవాలను ప్రారంభిస్తూ గవర్నర్ డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు ఉద్బోధించారు.

ప్రథమ ప్రణాళికలో సాధించబడిన విజయాలు నిజంగా దేశాన్ని బలపరిచి ద్వితీయ ప్రణాళికా సర్వహణకవసరమైన శక్తి సామర్థ్యాలను చేకూర్చాయని మధ్యప్రదేశ్ గవర్నర్ అన్నారు. ఇప్పుడు మధ్యప్రదేశుకు 139.91 కోట్ల విలువగల ద్వితీయ ప్రణాళిక ఏర్పాటైందని ప్రజలు యీ ప్రణాళికలోయిబ్బడిగా పాల్గొని దాన్ని విజయవంతం చేయడానికి కృషిచేయవలసిన్న నంగతి ఎల్లెరెంగిన దేనని డా॥ పట్టాభి ప్రస్తావించారు.

దేశాన్ని ఎదుర్కొన్న బ్రహ్మాండమైన ఘోరసమస్యలన్ని పరిష్కరింపబడ్డాయి. స్వరాజ్యమతూహలాలం నిండిన ప్రజాహృదయాలన్నిటా ఒకనూతన ద్రిక్కోణపు కాంతి వెల్లివిరుస్తున్నది. సాధారణార్థిక పరిస్థితి, దేశంలో ఆహార పరిస్థితి, దేశంలో ఆహార పరిస్థితి అభివృద్ధిచెందాయి అని గవర్నర్ డా॥ పట్టాభి పేర్కొన్నారు.

సమాజంలోని అన్ని వర్గాలు రంగాలవారు, ప్రభుత్వంలోని అన్ని శాఖలవారు సంపూర్ణంగా హృదయపూర్వకంగా సహకారం నెరపడం మీదనే ప్రణాళిక విజయం ఆధారపడి ఉంటుందని ఆయన ఉద్బోధించారు.

మధ్యప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు యీ ప్రణాళికోత్సవాల సందర్భంగా ఇదివరకు విద్యుచ్ఛక్తి అందుతున్న 204 గ్రామాలకు కాక మరో 11 గ్రామాలకు సప్లయి చేయడానికి పూనుకున్నారు.

కస్తూరిచంద్ పార్కులో ప్రణాళికా ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. అనేక చిత్రాలు, నమూనాలు, పథకాలు, గ్రాఫులు మున్నగునవి ప్రదర్శింపబడ్డాయి. ఈ ప్రణాళికోత్సవాల సందర్భంగా ఆలిండియా రేడియో నాగపూర్ కేంద్రం ప్రత్యేక కార్యక్రమాల్ని ప్రసారం చేస్తున్నది.

(యు-పి-ఐ)

నష్టం జరుగని భూకంపాలు

6 నెలలో 15 సార్లు

న్యూఢిల్లీ, మార్చి 29

1955 సెప్టెంబరు 1వ తేదీ నుండి 1956 మార్చి 15 వరకు మన దేశంలో 15 సార్లు భూమి కంపించిందని రికార్డు చేయబడింది.

ఈ విషయాన్ని నేడు లోకసభలో కేంద్ర డిప్యూటీ మంత్రి రాజ బహద్దర్ తెలియబరుస్తూ వీటివల్ల ప్రాణనష్టంగాని, ఆస్తినష్టంగాని జరుగలేదన్నారు. (యు-పి-ఐ)

హరిజన సంక్షేమ, మహిళా కుటీర పరిశ్రమ

సంగారెడ్డి, మార్చి 28

సంగారెడ్డిలో సాగరురోడ్డు మార్గాన నవాడ సమీపమున సాయంత్రము సంగారెడ్డి బ్యాంకు వద్ద క్లాత్ సేల్స్ ప్రసిడెంట్ శ్రీ జి. నర్సింహులుగారి యధ్యక్షతన జరుపబడిన సమావేశము నందు పెక్కురుండి హరిజన స్త్రీలు పురుషులు పాల్గొనిరి. ఈ సమావేశమున కలకుంట్ల అంతయ్య దళితజాతి సంఘ సెక్రెటరీగారు సంగారెడ్డి మున్సిఫులు సభ్యులు శ్రీ పెంటయ్యగారు దళితజాతి హరిజనవార్డుకమిటీ కార్యదర్శి పాపయ్యగారు మరియు ప్రత్యేక కార్యకర్తలు శ్రీ దేవి ప్రసాదుగారు బ్యాంకు వర్కర్స్ కార్యదర్శి నారాయణమ్మగారు శ్రీకళావతి లాలాయిగారు, పుష్పలతా బాయిగారు పాల్గొనియుండిరి.

హరిజన స్త్రీలంతా రాట్నము వడుకుట, పిండి, చేతిపనులు నేర్చుకొనుటకు సంగారెడ్డి హరిజన సంక్షేమ మహిళా కుటీర పరిశ్రమయను పేరుతో నొక కేంద్రము శ్రీ దేవి ప్రసాదుగారి చే స్థాపింపబడెను. అనంతరము ఈ దిగువరితిగా యెన్నికలు జరుపబడెను.

అధ్యక్షురాలు: బిసులు నర్సమ్మ, ఉపాధ్యక్షురాలు శాకూరులక్ష్మమ్మ కార్యదర్శిని: కలకుంట్ల దుర్గమ్మ, సహాయ కార్యదర్శిని - లాలమ్మ. సభ్యులు:- పెంటమ్మ, కే. లక్ష్మి, విజయలక్ష్మి, గౌమ్మ, రంగమ్మ, ఎల్లమ్మ.

వృద్ధిచెందాయి అని గవర్నర్ డా॥ పట్టాభి పేర్కొన్నారు.

సమాజంలోని అన్ని వర్గాలు రంగాలవారు, ప్రభుత్వంలోని అన్ని శాఖలవారు సంపూర్ణంగా హృదయపూర్వకంగా సహకారం నెరపడం మీదనే ప్రణాళిక విజయం ఆధారపడి ఉంటుందని ఆయన ఉద్బోధించారు.

మధ్యప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు యీ ప్రణాళికోత్సవాల సందర్భంగా ఇదివరకు విద్యుచ్ఛక్తి అందుతున్న 204 గ్రామాలకు కాక మరో 11 గ్రామాలకు సప్లయి చేయడానికి పూనుకున్నారు.

కస్తూరిచంద్ పార్కులో ప్రణాళికా ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. అనేక చిత్రాలు, నమూనాలు, పథకాలు, గ్రాఫులు మున్నగునవి ప్రదర్శింపబడ్డాయి. ఈ ప్రణాళికోత్సవాల సందర్భంగా ఆలిండియా రేడియో నాగపూర్ కేంద్రం ప్రత్యేక కార్యక్రమాల్ని ప్రసారం చేస్తున్నది.

(యు-పి-ఐ)

ఆంధ్ర ఆర్థిక కార్పొరేషన్

చేనేత పరిశ్రమకు

నెలకొల్పు సంకల్పం

కర్నూలు, మార్చి 28

ఆంధ్రలో చేనేత పరిశ్రమకు ఒక ఆర్థిక కార్పొరేషన్‌ను ప్రారంభించడానికి తగుదర్యాప్తు నైకొనే నిమిత్తం ఒక నెల రోజులలోగా ఒక ప్రత్యేక అధికారి నియమింపబడునని సహకార వాణిజ్య పన్నుల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

సహకారశాఖ బడ్జెటు పద్దులపై శాసనసభలో చర్చకు సమాధానమిస్తున్న శ్రీ సంజీవయ్య ఆంధ్ర సహాయానికి ఎదురు చూడకుండానే ఈ కార్పొరేషన్‌ను నెలకొల్పడానికి చర్యలు నైకొనబడుతాయని హర్షధ్వనాలమధ్య ప్రకటించారు.

మొత్తం పెట్టుబడినంతా పెట్టడానికి రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలు సిద్ధంగా వున్నవని శ్రీ పర్వతగడ కోటయ్య (కాంగ్రెస్) ప్రకటించిన తరువాత మంత్రి పైప్రకటన చేశారు.

డివిజన లైజేషన్ పథకం

సెంట్రల్, సదరన్, వెస్టర్న్ రైల్వేల్లో ఏర్పాటుకు

నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 29

సెంట్రల్ రైల్వే, సదరన్ రైల్వే, వెస్టర్న్ రైల్వేలలో డివిజన లైజేషన్ పథకాన్ని అమలు జరుపడానికి రైల్వే బోర్డు నిశ్చయించింది.

సెంట్రల్ రైల్వే పదు డివిజన్లుగా విభజింపబడుతుంది. వాటి కేంద్రాలు సికింద్రాబాద్, బొంబాయి భూసావల్, నాగపూర్, షోలాపూర్, జబల్పూర్, ఝాన్సీ లు. ఇప్పటికే సికింద్రాబాదు, బొంబాయి డివిజన్లు పనిచేస్తున్నాయి.

సదరన్ రైల్వే 8 డివిజన్లుగా విభజింపబడుతుంది, వాటి కేంద్రాలు మద్రాసు, రేణిగుంట, బెజవాడ, గుంటకల్లు, మధుర, మైసూరు, ఒలవక్కోట, తిరుచునాపల్లి లు.

పశ్చిమ రైల్వేకు 7 డివిజన్లు ఏర్పాటవుతాయి. వాటి కేంద్రాలు బొంబాయి, బరోడా, కోటా, జయపూర్, అజ్మీర్, రాజకోట, భావనగర్ లు.

ఇ. ఆర్. ఎమ్. (మద్రాస్) పరీక్షలో భారత్ రేడియో టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ పైపునుండి కూర్చోబెట్టబడిన విద్యార్థులలో ఈదగువ పేర్కొనబడినవారు అర్హులయినారు. కమలారెడ్డి (ప్రథమ శ్రేణి) సి. శ్రీనివాసరావు (ద్వితీయ శ్రేణి) మూడవతరగతి 1, 4, 6, 9, 13, 17, 19, 21.

మొదటి రెండు తరగతుల విద్యార్థులు ఎమ్- ఎస్. ఆర్. టి. ఐ. (అమెరికా పరీక్షకు పంపబడగలరు.

అమెరికా ఇచ్చిన ఆయుధాలు

బలంపూర్, మార్చి 29

పాకిస్థాన్ డిప్యూటీ హైకమీషనర్ ఇటీవలగా ఒక కరపత్రాన్ని ప్రచురించాడు. అందులో, సరిహద్దు సంఘటనలందు పాకిస్థాన్ దళాలు అమెరికా ఇచ్చిన ఆయుధాలను విని[illegible] గిందినట్లు [illegible] ఒక పాకిస్థాన్ [illegible] కాపాడి ఖండిస్తున్నట్లు ఉంది.

ఈ వార్త పూర్తిగా అసత్యమని మరుద్దేశపూర్వకమని ఆకరపత్రంలో పేర్కొనబడింది.

విద్వజ్జులైన మన హైద్రాబాద్ రాష్ట్ర

ముఖ్యమంత్రి సందేశం

హైదరాబాద్-దక్కన్,

20, మార్చి 1956

'జగద్గురు శంకరాచార్య' చిత్రాన్ని జమ్‌రూద్ మహల్ థియేటరులో చూసి ఆనందించాను.

మానవతాస్ఫూర్తి సమున్నతిగా మనుగుతున్న మార్గంలో అడ్డు నిలిచే వికృతశక్తులమీద ఆత్మశక్తి ప్రాబల్యవిజయానికి శ్రీ శంకరాచార్యుల జీవితం ఒక ఉదాహరణమైన తాత్పర్యం. ప్రపంచం పేరులోనో, మరోవిధంగానో ప్రజల్లో వివిధ మూఢనమ్మకాలు కల్పింపబడుతున్న కాలంలో, ప్రజల ఆలోచనలు అనుసరణలూ అహంకారాచ్ఛరితమైన కాలంలో, పెడదారిపట్టిన ప్రజల్ని సమున్నతిని ఆత్మజ్ఞానతేజస్సుతో శాంతిని ప్రేమను ప్రసారం చేయుటకు ఆధ్యాత్మిక సామ్రాజ్యాన్ని సుస్థిరం చేయడానికిగాను దైవకార్య నిర్వహణలోనున్నట్లు యీ మహాతపస్వి అవతరించాడు.

సంశయాత్మను తొలగించి ఆత్మసాక్షాత్కారపదంలో నిలువగల మానవ వ్యక్తిత్వవికాసాలైన క్రమశిక్షణ, వినయం, నిర్గర్వత్వం, ప్రేమ మొదలైన గుణపరంపర నీ చిత్రం విపులపరుస్తుంది. ఉండవలసిన సహజస్ఫూర్తి ఏ మాత్రం చెడకుండా యీ నాటి సినిమా ప్రేక్షకులను ఆనందపరచగల భక్తిని పాటలు కూడా యీ చిత్రంలో సందర్భశుద్ధిగా ప్రవేశపెట్టబడ్డాయి. భక్తిని పాటలో గట్టి ఉజ్జ్వలంగాఉంది. దేశమాత విజ్ఞానదాత్రి అయిన భారతీదేవిపై దృష్టినిలిపి వందేమాతరం గీతాలాపనతో సముచితంగా చిత్రం ముగుస్తుంది.

మన దేశంలో ఉన్నతిస్థాయి చలనచిత్రాల నిర్మాణంలో యీ చిత్రం ఒక మైలురాయివంటిదని భావిస్తున్నాను. భారతీయ జ్యోతిర్మయమైన ఒక్కసారైనా యీ చిత్రాన్ని దర్శించకుండా ఉండబోడని ఆశిస్తున్నాను. ఈ చిత్రాన్ని తయారుచేసి జాతికి సమర్పించడంలో కృషిచేసిన ఎల్లరకు నా అభినందనలు.

(సం) బి. రామకృష్ణరావు

ముఖ్యమంత్రి

6వ మహత్తర వారము

సెలెస్టియల్ వారి

"జగద్గురు

శంకరాచార్య"

దర్శకత్వం: ఎస్. ఫతేలాల్.

జమ్‌రూద్ మహల్ చిత్రా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు మూడాటలు: 3-30, 6-30 రాత్రి 9-30.

(Trupix) ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

గొప్ప విడుదల.

RATNADEEP PICTURES'

SAYSHE

A RAJSHRI PRODUCTION

'జైశ్రీ'

తారాగణం:-

* నిమ్మి
* ప్రదీప్‌కుమార్
* జయంత్
* లలితాపవార్
* జీవన్
* రాధాకృష్ణ
* రూప్‌మాల.

దర్శకత్వము:-

బాలచంద్ర శుక్ల

హర్షుఖ్‌భట్.

సంగీతము:-

చిత్ర గుప్త.

ప్రభాత్

హైద్రాబాద్.

రాజేశ్వర్

సికింద్రాబాద్.

రాజశ్రీ రిలీజ్.

8వ సంయుక్త వారము

ఇద్దరు స్త్రీలు ఒకే వ్యక్తిని ప్రేమించిరి.

సంఘము ఒకగిని గౌరవించును. మరియొకరిని దూషించెను.

బిమల్‌రాయ్ సమర్పించు

'దేవదాస్'

తారలు: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, సుచిత్రసేన్.

సంగీతము:- యస్. డి. బర్మన్.

రాయల్ & లిబర్టి

హైద్రాబాద్. హైద్రాబాద్.

సినీ కార్పొరేషన్ రిలీజ్.

13వ సంయుక్త వారము.

అశేష ప్రజావాహినులను ఆకర్షించుచున్న



రహత్ మహల్

హైద్రాబాదు.

ఆటల సమయములు: 2 45, 6-15 మరియు 9-30 గం॥

(Cima) పూర్ణా రిలీజ్.

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

సంగీత నృత్యములతో నిండి, వేలాది ప్రజలను ఆకర్షించు, అద్భుత ఘట్టములు గల చిత్రము.

ఫిలిమిస్థాన్ వారి "నాగిన్"

(చివరి రెండు రీల్స్ గేవాకలర్‌లో గలవు)

నటవర్గము: వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, ముబారక్, జీవన్, ఎస్.ఎల్. పూరి, కృష్ణకుమారి.

సంగీతము: హేమంత్‌కుమార్. దర్శకత్వము: నంద్‌లాల్ జస్వంత్‌లాల్.

అశోక్ టాకీస్ హైద్రాబాద్.

ఫిలిమిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా) లిమిటెడ్ విడుదల.

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

సంగీత, నృత్యములతో నిండిన మహత్తర వినోదచిత్రము.

పి. ఎస్. పిక్చర్స్ సమర్పించు

మిస్టర్-చక్రం

తారలు: శ్యామ, రంజన్, భగవాన్, ఓంప్రకాశ్, సుందర్, రూప్‌మాల, కుమ్‌కుమ్.

దర్శకత్వం: ఎస్. పి. బక్షి. సంగీతం: హసన్‌లాల్ భగత్‌రామ్

కపుల్ & మినర్వా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

మరియు రాజరాజేశ్వరి వరంగల్.

మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

TrupiX.

Edited printed Published by N. Narothamreddy at Maatha Golkonda publications at Hyderab